




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 247 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా బుధవారం 15 జూలై 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 237 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAVALI, NELLORE DIST, WED 15 JULY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur




సబ్ రిజిస్ట్రార్

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

## ప్రభుత్వ కార్యాలయమా.. ప్రైవేట్ ఆఫీసా..?




ప్రత్యేక కథనం – ఎపిసోడ్ -1

**తన ప్రైవేట్ సిబ్బందికి ఏసీ రూముల్లో చైర్**





**కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు మీట పై కూర్చోవాల్సిందే**



**ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు**



**వినియోగదారులకు రిజిస్ట్రార్ కోసం తప్పని తిప్పలు**



‘ఏసీఆర్ రిజిస్ట్రేషన్’ దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు

అదనపు వసూళ్ల ఆరోపణలు.. ప్రతి డాక్యుమెంట్‌పై 1 నుంచి 2 శాతం డిమాండ్ చేస్తున్నారని విమర్శలు

ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం

సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్

## ప్రజాధనం – ప్రైవేట్ పెత్తనం? ఇలాగేనా ప్రభుత్వ సేవ ?

- మిగతా 2లో

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ

- మిగతా 2లో



## ప్రభుత్వ నిర్లక్ష్యమే

# మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది



మత్స్యకార మృతుల కుటుంబాలను పరామర్శించిన జగన్

- మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ విమర్శ
- ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదని ఆగ్రహం
- తీరానికి 10 మైళ్ల దూరంలోనే ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపణ
- ఇప్పటికైనా బాధితులకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

- మిగతా 2లో




“ ప్రభుత్వానికి మానవత్వం లేదు. ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి, చేతులు దులుపుకునేవారు కాదు. మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటాం.

– వైఎస్ జగన్
వైసీపీ అధినేత

కాపు ఉద్యమ సారధి ఇకలేరు

వయస్సు 73 సంవత్సరాలు



సీనియర్ నేత

# ముద్రగడ పద్మనాభం కన్నుమూత

- కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

- మిగతా 2లో

# జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

- వైసీపీ పాలనలో మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదన్న అచ్చెన్నాయుడు
- గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని ఎద్దేవా
- మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య

- మిగతా 2లో



# ఎడిటర్ వ్యూ

## రష్యాకు చెక్

రష్యా నుంచి పెరుగుతున్న బాలిస్టిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌తో పాటు మరో తొమ్మిది యూరప్ దేశాలు కొత్త కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. గత నాలుగేళ్లకు పైగా రష్యా పూర్తి స్థాయి దాడిని తట్టుకుని పోరాడిన ఉక్రెయిన్ అనుభవాన్ని వినియోగించుకుని యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించాయి.పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో జరిగిన సమావేశంలో డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్, బ్రిటన్ నాయకులు ఈ ప్రకటన చేశారు."యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని నిర్మించడమే మా లక్ష్యం" అని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే క్షిపణి ముప్పును అడ్డుకోవాలంటే సమగ్ర, సమన్వయంతో కూడిన క్షిపణి రక్షణ వ్యవస్థ అవసరమని వారు అభిప్రాయపడ్డారు. రష్యా దాడులను ఎదుర్కొంటూ ఉక్రెయిన్ సంపాదించిన అనుభవం ఈ ప్రణాళికకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ రక్షణ వ్యవస్థ ఎప్పటిలోగా సిద్ధమవుతుందన్న దానిపై గడువు ప్రకటించలేదు. ఇతర దేశాలు కూడా ఈ కూటమిలో చేరే అవకాశం ఉందని వెల్లడించారు.

**ఏడాదిలో కొత్త వ్యవస్థ లక్ష్యం...**

తమ భాగస్వామ్య దేశాలతో కలిసి వచ్చే 12 నెలల్లో తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగల క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసే అవకాశం ఉందని జెలెన్‌స్కీ చెప్పారు. దీని వల్ల యూరప్ తన అవసరాలకు తానే క్షిపణి నిరోధక వ్యవస్థలను తయారు చేసుకోవడంతో పాటు అవసరమైన ఇతర దేశాలకు కూడా అందించగలదని వివరించారు.శీతాకాలం ప్రారంభమయ్యేలోపు వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయాలని ఉక్రెయిన్ ప్రయత్నిస్తోంది. ప్రతి శీతాకాలంలో రష్యా విద్యుత్, తాగునీరు, తాపన వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు పెంచుతుందని జెలెన్‌స్కీ చెప్పారు.పారిస్ సమావేశంలో ఉక్రెయిన్ ప్రతినిధులు ప్రతిపాదిత యాంటీ-బాలిస్టిక్ కార్యక్రమాన్ని ప్రభుత్వాధినేతలు, జాతీయ భద్రత సలహాదారులు, రక్షణ సంస్థల ప్రతినిధులకు వివరించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతవారం ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను దేశంలోనే తయారు చేసుకునే లైసెన్స్ ఇస్తామని ప్రకటించారు. ఇది ఉక్రెయిన్‌కు కీలక ముందడుగుగా భావిస్తున్నప్పటికీ, ఆ ప్రణాళిక అమల్లోకి రావడానికి ఇంకా ఏళ్ల సమయం పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. యూరప్ ప్రతిపాదిస్తున్న కొత్త వ్యవస్థ ఎంత త్వరగా సిద్ధమవుతుందో ఇంకా స్పష్టత లేదు.

**వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న పుతిన్...**

ఇటీవల ఉక్రెయిన్ రష్యాలోని చమురు శుద్ధి కేంద్రాలు, ట్యాంకర్లు, ఇంధన టెర్మినళ్లపై దీర్ఘశ్రేణి దాడులు చేసింది. వీటి వల్ల పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడింది. దీనిపై స్పందించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి ప్రతీకారం తప్పదని హెచ్చరించారు."రష్యా భూభాగాన్ని ఎక్కడ లక్ష్యంగా చేసుకున్నా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తాం. అయితే మా దాడులు మరింత శక్తివంతంగా ఉంటాయి" అని క్రెమ్లిన్ అనుకూల కార్యకర్తల సమావేశంలో చెప్పారు.ఇదే సమయంలో బ్రస్సెల్స్‌లో సమావేశమైన యూరప్ విదేశాంగ మంత్రులు ఉక్రెయిన్ అవసరాలు, యూరప్‌కు రష్యా నుంచి ఎదురవుతున్న ముప్పుపై చర్చించారు.

**చర్చలకు రష్యాను ఒప్పించాలని ...**

ఉక్రెయిన్ తాజా విజయాలను ఆసరాగా తీసుకుని యుద్ధానికి ముగింపు పలికే చర్చల బల్లపై పుతిన్‌ను తీసుకురావాలని ఉక్రెయిన్, దాని యూరప్ భాగస్వాములు భావిస్తున్నారు. అయితే అమెరికా మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగుతున్నా రాజీకి సిద్ధమన్న సంకేతాలు మాస్కో నుంచి కనిపించడం లేదు.పారిస్ సమావేశాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తక్కువ చేసి మాట్లాడారు."ఇది యుద్ధాన్ని ప్రోత్సహించే దేశాల కూటమి. రష్యాకు వ్యూహాత్మక పరాజయం కలిగించవచ్చన్న భ్రమలో ఉన్నవారి సమూహం" అని వ్యాఖ్యానించారు.

**డ్రోన్ దాడులతో రష్యాపై ఒత్తిడి...**

డ్రోన్ సాంకేతికతలో సాధించిన పురోగతితో ఉక్రెయిన్ ఇటీవల పైచేయి సాధించిందని పశ్చిమ దేశాల అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు. ముందుబాటుకు వెనుకనున్న సరఫరా మార్గాలపై దాడులు చేయడంతో రష్యా సైన్యానికి ఇబ్బందులు పెరిగి, ముందుకు సాగడం నెమ్మదించిందని వారు విశ్లేషిస్తున్నారు.జూలై 6 నుంచి 13 మధ్య అజోవ్ సముద్రంలో క్రిమియా సమీపంలో రష్యాకు చెందిన 105 నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఉక్రెయిన్ మానవరహిత వ్యవస్థల దళాల కమాండర్ రాబర్ట్ బ్రోవ్డీ తెలిపారు. వీటిలో ట్యాంకర్లు, సరకు నౌకలు, ఫెర్రీ, టగ్‌బోట్లు ఉన్నాయని చెప్పారు. ఈ వివరాలను స్వతంత్రంగా నిర్ధారించడం సాధ్యం కాలేదు. రష్యా కూడా వెంటనే స్పందించలేదు.

**మోల్డోవాలో పడిన డ్రోన్...**

ఒడెసా ప్రాంతంపై రష్యా రాత్రిపూట జరిపిన దాడుల సమయంలో ప్రయోగించిన ఒక డ్రోన్ మోల్డోవా భూభాగంలో కూలి పేలిందని ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపింది. దీనిని తీవ్రంగా ఖండించింది.మరోవైపు రష్యా వైపు దూసుకొచ్చిన 350 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. వాటిలో 50 డ్రోన్లు రాజధాని సమీపంలోనే కూల్చివేశామని చెప్పారు.మాస్కో ప్రాంత గవర్నర్ ఆండ్రే వోరోబ్యోవ్ ప్రకారం, రాత్రి జరిగిన దాడిలో 81 డ్రోన్లను అడ్డుకున్నారు. పియోనెర్స్కీ ప్రాంతంలో ముగ్గురు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు.అదే సమయంలో రష్యా ఉక్రెయిన్‌పై 134 దీర్ఘశ్రేణి డ్రోన్లు, మూడు మార్గనిర్దేశిత క్షిపణులు ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.ఒడెసా పోర్టు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిలో టోగో జెండాతో ఎరువులు తీసుకెళ్తున్న ఓ వాణిజ్య నౌకకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు సిబ్బంది మరణించగా, మరో పది మంది గాయపడ్డారని ప్రాంతీయ సైనిక పరిపాలన అధికారి ఒలెహ్ కిపర్ వెల్లడించారు.

## పీఓకేలో పాక్ దళాల కాల్పులు.. ఆరుగురు పౌరులు మృతి

- మొదటి పేజి తరువాయి

తెగబడ్డాయి. నిరసనకారులను చెదరగొట్టే నెపంతో పాక్ సైనిక, పారామిలిటరీ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పాక్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా స్థానికుల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ తాజా రక్తపాతంతో మరింత తీవ్రరూపం దాల్చింది.

**వైట్ హౌస్ చేరిన పీఓకే నిరసన గళం:**

తాజాగా జరిగిన ఈ దారుణానికి సరిగ్గా ఒక రోజు ముందే అమెరికాలోని వాషింగ్టన్‌లో నివసిస్తున్న పీఓకే కమ్యూనిటీ ప్రతినిధులు వైట్ హౌస్ వెలుపల భారీ ప్రదర్శన చేపట్టారు. మహిళలు, పిల్లలతో సహా సుమారు 100 మందికి పైగా ఈ నిరసనలో పాల్గొని తీవ్ర మానవీయ సంక్షోభాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లారు. పీఓకే పౌర నివాస ప్రాంతాల నుండి పాక్ సైన్యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 లక్షల మంది ప్రజలను బాహ్య ప్రపంచానికి దూరం చేస్తూ పాక్ ప్రభుత్వం విధించిన ఇంటర్నెట్ బంధనాన్ని (బ్లాకౌట్) ఎండగట్టారు. తమ ప్రాణాలను కాపాడటానికి, మానవీయ సహాయం అందించడానికి భారత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నిరసనకారులు అసాధారణ విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో పూంచ్, దోడా సెక్టార్ల ద్వారా నియంత్రణ రేఖ (ఎల్‌ఓసీ) ను తెరవాలని కూడా కోరారు.

**ఇది వ్యవస్థీకృత దోపిడే.. పాకిస్తాన్‌పై భారత్ ఆగ్రహం:**

పాకిస్తాన్ అక్రమంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగిస్తున్న వ్యవస్థీకృత దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు పీఓకే లో జరుగుతున్న నిరసనలే ప్రత్యక్ష నిదర్శనం అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల సరఫరాను నిలిపివేయడం, పోలీసుల క్రూరత్వం, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్‌లను అమలు చేయడం వంటి చర్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను భారత్ తీవ్రంగా విమర్శించింది. నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేసిన ఫలితంగా విషాదకరమైన ప్రాణనష్టం జరిగిందని ఆయన అన్నారు. పౌరులపై సాగిస్తున్న అణచివేతకు అంతర్జాతీయ సమాజం పాక్?ను జవాబుదారీగా చేయాలని భారత్ పేర్కొంది.

## ఫిఫా వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్ లు.. కర్ణాటక ప్రభుత్వ కీలక నిర్ణయం

ఫిఫా ప్రపంచకప్ 2026 పోటీల నేపథ్యంలో ఫుట్‌బాల్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం తీపి కబురు అందించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను పురస్కరించుకుని బెంగళూరు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లను తెల్లవారుజామున 3:30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ వెసులుబాటుతో అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగే మ్యాచ్‌లను క్రీడాభిమానులు ప్రత్యేక స్క్రీనింగ్‌ల ద్వారా వీక్షించే అవకాశం లభించింది.నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం వెల్లడించారు. జులై 14, 15, 19 తేదీల్లో ఈ ప్రత్యేక మినహాయింపు అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ దేశాల మధ్య ఉన్న సమయ వ్యత్యాసం కారణంగా, ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాతే ప్రసారం కానున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ఫుట్‌బాల్ క్రీడ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. అభిమానుల అభ్యర్థన మేరకు బెంగళూరులో ఆహార సేవల సమయాన్ని అర్ధరాత్రి 1 గంట నుంచి 3:30 గంటల వరకు పొడిగిస్తున్నాం. ప్రజా భద్రత, శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరపున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు.

రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి.

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు.

గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ పెత్తనం..?
- ప్రజలకు తప్పని ఇబ్బందులు, లంచాల ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయాన్ని ప్రైవేట్ కార్యాలయంగా మార్చారా..?
- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం
- ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు
- వినియోగదారులకు రిజిస్ట్రేషన్ కోసం తప్పని తిప్పలు
- 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు
- అదనపు వసూళ్ల ఆరోపణలు.. ప్రతి డాక్యుమెంట్‌పై శాతం డిమాండ్ చేశారనే విమర్శలు
- సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్

**భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ వ్యవస్థకు బదులుగా ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం నడుస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం, రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక, 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులను సరైన కారణం లేకుండానే తిరస్కరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారాలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.**

ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు, జూలై 14:

పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ, కీలక పనులను ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు సాధారణ వాతావరణంలో పనిచేస్తుండగా, ప్రైవేట్ వ్యక్తులు ప్రత్యేక గదుల్లో కూర్చొని ప్రభుత్వానికి సంబంధించిన ఫైళ్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' విధానంలో కూడా సరైన కారణం లేకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు అనవసరంగా పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు, ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌పై అదనంగా శాతం చొప్పున డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే అది ప్రభుత్వ సేవల పారదర్శకతపై తీవ్ర ప్రభావం చూపే అంశమని ప్రజలు పేర్కొంటున్నారు.

కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం చట్టబద్ధమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, ప్రశ్నించిన వారిపై అనుచితంగా స్పందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణ విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో నిజానిజాలను నిర్ధారించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యమే మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ నెల 4న జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. విశాఖపట్నం సమీపంలోని జబ్బర్ తోటలో బాధిత మత్స్యకార కుటుంబాలను, ప్రమాదం నుంచి బయటపడిన చిన్నాను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. తీరానికి 10 మైళ్ల దూరంలోనే ఘటన జరిగినా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురు మత్స్యకారులు జలసమాధి అయ్యారని దుయ్యబట్టారు. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదన్నారు. 5వ తేదీన చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడటంతో అతను బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ప్రభుత్వం

తప్పు చేసింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారని, ఆ నివేదిక కూడా తప్పులతడకగా ఉందన్నారు. ప్రభుత్వానికి మానవత్వం లేదని, ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకునేవారు కాదన్నారు. ఇప్పటికైనా బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

మత్స్యకారులను పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాల వల్ల 275 మంది మృతి చెందారని తెలిపారు. అయితే, వారిని జగనే చంపేశారని అవివేకంగా తాము మాట్లాడబోమన్నారు. నాడు మృతి చెందిన 275 మంది కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు.గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టి చంపినా వైద్యం చేయించకపోవడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని, ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి మత్స్యకారుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను ప్రజలు నమ్మరని అన్నారు.

## అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు.

**డేటా ఆధారిత పాలన.. నెలవారీ నివేదికలతో సమీక్ష**

డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్ - వీజు=) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. "ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం," అని తెలిపారు.

గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం" అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు.

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ (గ్రా+=ా)లో 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత**

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

## పనికిరాని నిబంధనలు రద్దు చేయండి! ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన 'బిజినెస్ రూల్స్'ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణూ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

**దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి**

దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. దఅదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్**

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు.

# కావలిలో ఘనంగా సీనియర్ న్యాయవాది శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు



కావలి, జూలై 14: కావలి పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది శివప్రసాద్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను సోమవారం మున్సిపల్ మినీ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలికి చెందిన పలువురు న్యాయవాదులు, వారి అసిస్టెంట్లు పాల్గొని శివప్రసాద్ రెడ్డి చేత కేక్ కట్ చేయించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తన జన్మదినాన్ని కుటుంబ సభ్యులతో కాకుండా మిత్రులు, సహచర న్యాయవాదులు, చిన్న పిల్లల సమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని శివప్రసాద్ రెడ్డి భావోద్వేగంగా తెలిపారు.

**నెల్లూరు టోర్నీకి కావలి నుంచి 2 జట్లు :** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 18, 19 తేదీల్లో నెల్లూరులో జరగబోయే జిల్లా స్థాయి న్యాయవాదుల క్రీడా వార్షికోత్సవ టోర్నమెంట్‌కు కావలి బార్ అసోసియేషన్ తరఫున రెండు జట్లు ప్రాతినిధ్యం వహిస్తాయని చెప్పారు. గత నెల రోజులుగా యువ న్యాయవాదులు మినీ స్టేడియంలో ప్రాక్టీస్ చేస్తున్నారని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారుల కోసం కావలి బార్ అసోసియేషన్ లోగోతో కూడిన ప్రత్యేక స్పోర్ట్స్ జెర్సీలను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించి యువ న్యాయవాదులకు అందజేశారు. జెర్సీల పంపిణీకి సహకరించిన వారికి, బార్ అసోసియేషన్ సెక్రెటరీకి, కార్యక్రమంలో పాల్గొన్న లాయర్లందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో పట్టణానికి చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# "దానం చేసే ప్రతీ రక్తపు బొట్టు - మానవత్వపుట్టినరోజు చుక్క"



కావలి, జూలై 14: "మానవత్వానికి మానవత్వపు ఒకచుక్క : రక్తాన్ని అందించండి – ప్రాణాలను కాపాడండి" అనే నినాదంతో 2026 ప్రపంచ రక్తదాతల దినోత్సవాలను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి శాఖ ఘనంగా నిర్వహించింది. ఆర్డీఓ కార్యాలయంలోని సమావేశమందిరంలో జరిగిన ముగింపు సభకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కావలి శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులు: డాక్టర్ కె సుబ్బారావు, డాక్టర్ అల్లం శ్రీనివాసులు, డాక్టర్ పిట్టి పద్మశ్రీ, డాక్టర్ పాములూరు శ్రీధర్, ఏ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



**సూళ్లూరుపేట, పెన్ పవర్, జూలై 14 :** సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ లో ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం, విద్య, ఆరోగ్యం భూసమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కు పలు కీలక వినతులను సమర్పించారు. అలాగే ఎమ్మెల్యే పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. సూళ్లూరుపేట పట్టణంలో ప్రస్తుతం గమళ్ల వీధిలో ఉన్న అన్నా క్యాంటీన్‌ను ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఆర్ అండ్ బి శాఖకు చెందిన 10 అంకణాల స్థలానికి తరలించాలని కోరారు. ఈ ప్రదేశం విద్యార్థులు, కూలీలు, రోగులు, వృద్ధులు మరియు సాధారణ ప్రజలకు మరింత అందుబాటులో ఉంటుందని వివరించారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర సంక్షేమ హాస్టళ్లలో ప్రతి తరగతికి 10 అదనపు సీట్లు మంజూరు చేయాలని కోరారు. అలాగే సూళ్లూరుపేట బీసీ బాలికల హాస్టల్‌లో ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినులకు ఒక్కో తరగతికి 10 సీట్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెళ్లకూరు మండలం లోని రోసనూరు గ్రామం (సర్వే నెం. 219) సుమారు 150 ఎకరాల భూమిని ఎన్నో సంవత్సరాలుగా సాగు చేస్తున్న 80 మంది గిరిజన కుటుంబాలకు డీకేటీ పట్టాలు మంజూరు చేసేలా రెవెన్యూ, అటవీ శాఖలతో సంయుక్తంగా భూ పరిశీలన నిర్వహించి ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని కోరారు. పెళ్ళకూరు మండలం లోని బంగారంపేట రెవెన్యూ గ్రామం వేణుంబాక గ్రామం (సర్వే నెం.02) 35 ఎకరాల అడవి పోరంబోకు భూమిని సాగు చేస్తున్న 35 పేద కుటుంబాలకు భూమి క్రమబద్ధీకరణ కల్పించేలా రెవెన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా పరిశీలించి అర్హులకు భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం, విద్యా అవకాశాల విస్తరణ, పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ రఫీ ఉన్నారు.

# అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు చాకచక్యంతో అక్రమ రేషన్ బియ్యం సీజ్ గోడౌన్ కు తరలింపు



**నాయుడుపేట, పెన్ పవర్ జూలై 14 :** తిరుపతి జిల్లా ఏర్పేడు నుంచి నెల్లూరుకు అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న ఐషర్ లారీని నాయుడుపేటలోని విన్నమాల జాతీయ రహదారి కూడలి వద్ద పట్టుకున్నట్లు అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఏర్పేడు ప్రాంతం నుంచి ఐషర్ లారీలో అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఎస్ఐలతో పాటు పోలీసులు విన్నమాల జాతీయ రహదారి కూడలి వద్ద కాపుకాచి లారీని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. లారీలో పరిశీలించగా సుమారు 16 టన్నుల వరకు రేషన్ బియ్యం బస్తాలు ఉన్నట్లు గుర్తించి ఈ మేరకు లారీ డ్రైవర్‌తో పాటు సహాయకుడిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వెల్లడించారు. ఈ బియ్యాన్ని గతంలో రేషన్ బియ్యంను అక్రమంగా తరలించే రమేష్ అనే వ్యక్తి నెల్లూరుకు తరలిస్తున్నట్లుగా తమ విచారణలో వెల్లడైనట్లు సీఐ వెల్లడించారు. ఈ మేరకు పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని స్థానిక డిప్యూటీ తహశీల్దార్ బెన్నితో పాటు, రెవెన్యూ సిబ్బందిచే పంచనామా జరిపి సివిల్ సప్లయిస్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఐషర్ లారీని స్వాధీనం చేసుకుని ఇందులో ఇంకెవరి ప్రమేయం ఉందా అన్న కోణంలో ఆరా తీస్తున్నట్లు వివరించారు. ఈ దాడుల్లో సీఐతో పాటు అర్బన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు శివశంకర్, సురేష్‌బాబు మరియు సిబ్బంది ఉన్నారు.

# బుచ్చి మండలంలో ఆధార్ ప్రత్యేక క్యాంపులకు శ్రీకారం ఎంపీడీఓ తనఖీ



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూలై 14 :** బుచ్చి మండలం లో ఆధార్ ప్రత్యేక క్యాంపులు నిర్వహించబడుచున్నవి. అందులో భాగంగా ఈ రోజు పంచేడు సచివాలయం నందు జరుగుచున్న ఆధార్ సెంటర్ ను ఎంపీడీఓ యస్. రంతుల్లయ్య డిప్యూటీ ఎంపీడీఓ. ఆర్.రాధాకృష్ణయ్య తనిఖీ చేయడం జరిగింది. అక్కడికి వచ్చిన ప్రజలతో ఎంపీడీఓ మాట్లాడుతూ మండలం లో ప్రతి గ్రామములో ఆధార్ క్యాంపులు నిర్వహించబడును. ఆధార్ లేనివారు మరియు అడ్రస్ మార్పులు చేసుకోదలచిన వారు ఈ అవకాశమును సద్వినియోగశీ చేసుకొనవలసిందిగా ప్రజలకు తెలియజేసినారు.

# క్యూ లైన్ల ఆకస్మిక తనిఖీ



**శ్రీశైలం, పెన్ పవర్ జూలై 14:** శ్రీశైల ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు మంగళవారం క్యూలైన్లు, విరాళాల కేంద్రాన్ని ఆకస్మికశీగా తనిఖీ చేశారు. ఆయా దర్శనశీ టికెట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ భక్తులకు సౌకర్యవశీతమైన దర్శనం కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. క్యూ లైన్లలో ఎటువంటి తొక్కిసలాట జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ దర్శనం క్యూలైన్లను నిర్వహిస్తుండాలన్నారు. అధికారులు పరస్పర సమన్వయముతో విధులు నిర్వర్తించాలన్నారు. భక్తుల రద్దీ సమయంలో ముఖ్యంగా వారాంతపు సెలవులు పర్వదినాలలో క్యూ లైన్ల నిర్వహణ పట్ల మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు క్యూ లైన్లలో నిరంతరం మంచినీరు, అల్పాహారశీ అందిస్తుండాలని అధికారుకు సూచించారు. దర్శనము వేళలు, దర్శనాలకు పట్టే సమయం మొదలైన అంశాలను నిరంతరం ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా ప్రసారం చేస్తుండాలన్నారు. క్యూ లైన్లు, క్యూకాంప్లెక్స్ లో లైట్లు, ఫాన్లు, సజావుగా పనిచేసే విధంగా సంబంధించిన సిబ్బంది పర్యవేక్షిస్తుండాలన్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ వైరింగులకు ఎప్పటికప్పుడు అవసరమైన తగు మరమత్తులు చేస్తుశీడాలన్నారు. అయన భక్తులతో నేరుగా మాట్లాడారు. దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా దర్శనము ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, ప్రసాద వితరణ , పారిశుద్ధ్యనిర్వహణ గురించి భక్తులతో మాట్లాడారు.

# ప్రధాన నిందితుడు హరికృష్ణ కుటుంబం ఆత్మహత్య



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూలై 14 :** బుచ్చిరెడ్డిపాళెం ఏఓ శ్రీ హరి హత్య కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న వ్యక్తి ఇద్దరు చిన్నారులు భార్యతో పాటు గా ప్రకాశం జిల్లా సింగరాయకొండ రైల్వేస్టేషన్ లో రైలు కిందపడి ఆత్మహత్య. చేసుకున్నారు మృతుడు స్వస్థలం తోటపల్లిగూడూరు మండలం వరిగొండ పంచాయతీ రావులవారికండ్రి గ్రామం. నీకి చెందిన హరికృష్ణ తెల్లవారు ఝామున తన భార్య ప్రణతీ(29), ఇద్దరు పిల్లలు ఒకరికి ఐదేళ్లు, మరొకరికి మూడేళ్లు కలసి రైలు కిందపడి సామూహిక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏఓ హత్య కేసులో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేయగా హరికృష్ణ కోసం గాలిస్తున్నారు. భయపడిన హరికేష్ణ కుటుంబంతో సహా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతని తల్లి వరిగొండ ఎమ్పీటీసీ(వైఫ్షర్ సీపీ)గా కొనసాగుతున్నారు.

# ట్రాఫిక్ పై సిఐ శివరామకృష్ణారెడ్డి ప్రత్యేక దృష్టి

### ట్రాఫిక్ నియంత్రణ మనందరి బాధ్యత. సీఐ శివరామకృష్ణారెడ్డి..



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జూలై 14 :** బుచ్చి నగర పంచాయతీలోని బస్టాండ్ కూడలిలో అస్తవ్యస్తంగా ఉన్న ట్రాఫిక్ పై నియంత్రణ చేపట్టిన సీఐ శివరామకృష్ణ మంగళవారం శివరామకృష్ణారెడ్డి బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని ట్రాఫిక్ పై నియంత్రణ విధించారు. రోడ్లపై దుకాణాలకు ఎదురుగా అడ్డంగా నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను, రోడ్డుపై అడ్డంగా వ్యాపారం చేస్తున్న పూల వ్యాపారులను, పండ్ల వ్యాపారులను, దుకాణ యజమానులతో మాట్లాడి ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా, వచ్చిన కొనుగోలుదారులకు రోడ్డుపై వాహనాలు నిలపకుండా బాధ్యత మీరు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ట్రాఫిక్ పై దుకాణదారులు సహకరించి ట్రాఫిక్ నియంత్రణ ఇబ్బంది లేకుండా ఉంచాలని సూచించారు. ఇప్పుడు మాట మాత్రమే చెబుతున్నాను అని తదుపరి ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ట్రాఫిక్ నియంత్రణపై దుకాణం దారులు, వాహనదారులు పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

# దాల్మియా సిమెంట్ కు శంకుస్థాపన చేయనున్న లోకేశ్



**తిరుపతి, పెన్ పవర్ జూలై 14 :** ప్రజా ప్రభుత్వ పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ముఖ్యంగా కడప జిల్లాలో పెట్టుబడుల వెల్లువ కనిపిస్తోంది. ఇప్పటికే సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ వంటి కీలక ప్రాజెక్టులు జిల్లాలో కొలువుదీరుతుండగా, తాజాగా మరో భారీ పరిశ్రమ విస్తరణకు అంకురార్పణ జరగనుంది. జిల్లాలోని జమ్మలమడుగు నియోజకవర్గం, మైలవరం మండలం చిన్నకొమెర్ల వద్ద ఉన్న దాల్మియా భారత్ సిమెంట్ పరిశ్రమ రెండో ప్లాంట్ విస్తరణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ రేపు (జులై 15) శంకుస్థాపన చేయనున్నారు. రూ.3,100 కోట్ల భారీ పెట్టుబడితో ఈ విస్తరణ పనులు చేపట్టనున్నారు. రెండు నెలల వ్యవధిలోనే మంత్రి లోకేశ్ ఇదే నియోజకవర్గంలో రెండోసారి పారిశ్రామిక కార్యక్రమానికి హాజరు కావడం గమనార్హం. ఈ ఏడాది మే 22న కొండాపురం మండలంలో 'సెయిల్' సౌర విద్యుత్ ప్రాజెక్టును ఆయన ప్రారంభించారు. ఇప్పుడు దాల్మియా సిమెంట్ విస్తరణతో ఈ ప్రాంత పారిశ్రామిక ముఖచిత్రం మరింత మారనుంది. దాల్మియా సిమెంట్ సంస్థ రూ.3,100 కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ఈ విస్తరణ ద్వారా ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం మైలవరం ప్లాంటులో ఏటా 2.5 మిలియన్ టన్నుల క్లింకర్, 3.6 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి అవుతోంది. కొత్త ప్లాంట్ విస్తరణ పూర్తయ్యాక క్లింకర్ ఉత్పత్తి సామర్థ్యం 6.1 మిలియన్ టన్నులకు, సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 9.6 మిలియన్ టన్నులకు చేరనుంది. ఈ విస్తరణ కేవలం ఉత్పత్తికే పరిమితం కాకుండా, స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా భారీగా పెంచనుంది. ఇప్పటికే ఉన్న ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 950 మంది ఉపాధి పొందుతుండగా, ఈ విస్తరణతో కొత్తగా మరో 700 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. దీంతో మొత్తం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య 1,650కి చేరుకుంటుంది. ఈ ప్రాజెక్టు వల్ల రవాణా, లాజిస్టిక్స్ వంటి అనుబంధ పరిశ్రమల్లోనూ అదనపు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. ఈ భారీ పరిశ్రమ విస్తరణతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా ఆదాయం గణనీయంగా పెరగనుంది. ప్రస్తుతం దాల్మియా సంస్థ పన్నులు, మైనింగ్ రాయల్టీల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.102 కోట్లు చెల్లిస్తోంది. ప్రతిపాదిత విస్తరణ పూర్తయితే ఈ ఆదాయం ఏకంగా రూ.325 కోట్లకు పెరుగుతుందని అంచనా. దాల్మియా సంస్థ రెండో దశ విస్తరణ పనులను కేవలం వాణిజ్యపరంగానే కాకుండా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా అత్యుత్తమ ప్రమాణాలతో 'గ్రీన్ ఇండస్ట్రీ'గా తీర్చిదిద్దనుంది. పరిశ్రమకు అవసరమైన విద్యుత్‌లో 80 శాతాన్ని సౌర, పవన విద్యుత్ వంటి పునరుత్పాదక వనరుల నుంచే సమకూర్చుకోనుంది. మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణంలో 33 శాతం పచ్చదనం ఉండేలా గ్రీన్ బెల్ట్ అభివృద్ధి చేయనున్నారు. పరిశ్రమలో వాడిన నీటిని శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. వాయు కాలుష్యాన్ని నియంత్రించేందుకు సుమారు రూ.100 కోట్ల పెట్టుబడితో 130 అధిక సామర్థ్య బ్యాగ్ ఫిల్టర్లను ఏర్పాటు చేయనుండటం విశేషం. ఎనిమిది దశాబ్దాలకు పైగా సిమెంట్, చక్కెర, విద్యుత్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న దాల్మియా భారత్ గ్రూప్, దేశంలో నాలుగో అతిపెద్ద సిమెంట్ తయారీ సంస్థగా గుర్తింపు పొందింది. రూ.14,800 కోట్ల వార్షిక టర్నోవర్‌తో, దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 19 సిమెంట్ కర్మాగారాలు, గ్రైండింగ్ యూనిట్లను నిర్వహిస్తోంది. సుమారు 33,000 మందికి పైగా డీలర్ల నెట్‌వర్క్‌తో వినియోగదారులకు సేవలందిస్తోంది. ఈ సంస్థ భారీ విస్తరణ చేపట్టడం రాయలసీమ పారిశ్రామిక ప్రగతికి శుభసూచకమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# శ్రీ కోదండ రామస్వామి వారి ఆశీస్సులు తీసుకున్న సీఐ శివరామకృష్ణారెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జులై 14. :** శ్రీ కోదండ రామస్వామి వారి జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం రోజున అనగా ఈ రోజున తే.14-07-2026 దిన మన బుచ్చిరెడ్డిపాలెం నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శివరామకృష్ణారెడ్డి శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామి వారిని దర్శించుకున్నారు వారితో దొడ్ల మురళీకృష్ణారెడ్డి వ్యవస్థాపక ధర్మకర్త ఉన్నారు.

# జూలై 15 న శాతాయు ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో స్వర్ణ ప్రసన కార్యక్రమం



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 14 :** నాయుడుపేట పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు వీధిలో గల శతాయు ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో ఈనెల ( జూలై ) 15 తేదీ బుధవారం స్వర్ణ ప్రసన కార్యక్రమం జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు ఎం అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. స్వర్ణ ప్రసన పురాతన ఆయుర్వేద ప్రక్రియ అని డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. దీనిని బాలలలో రోగ నిరోధక శక్తిని, మేధస్సును మెరుగుపరచడానికి ఉపయోగిస్తారని అన్నారు. స్వర్ణ ప్రసన ఉపయోగించడం వలన రోగ నిరోధక శక్తిని పెంచడం, జీర్ణక్రియను మెరుగుపరచడం, జ్ఞాపకశక్తిని పెంపొందించడం మరియు బాలల సమగ్ర అభివృద్ధిని సపోర్ట్ చేయడంజరుగుతుందన్నారు. స్వర్ణ ప్రసనను పుట్టిన పిల్లల నుండి 16 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఇవ్వవచ్చని తెలిపారు. ఇది సాధారణంగా ప్రతి నెలా వచ్చే పుష్య నక్షత్రం రోజున ఇస్తారని అన్నారు. స్వర్ణ ప్రసన లో ఉన్న స్వర్ణ భస్మం (బంగారు బూడిద), తేనె మరియు నెయ్యి, వచ, బ్రహ్మి, శంఖపుష్పి వంటి ఇతర ఔషధ పదార్థాలు కూడా జ్ఞాపకశక్తి మరియు ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగ పడతాయన్నారు. ఆయుర్వేద పుస్తకాల ప్రకారం స్వర్ణ ప్రాశన యొక్క ప్రయోజనాలలో మెరుగైన రోగ నిరోధక శక్తి, మెరుగైన మేధస్సు, మంచి జీర్ణక్రియ, శారీరక బలం మరియు సమగ్ర ఆరోగ్యం ఉన్నాయని తెలియజేశారు. ఈనెల (జూలై )15 వ తేదీ బుధవారం శతాయు ఆయుర్వేదిక్ హాస్పిటల్లో జరుగునున్న స్వర్ణ ప్రసన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనిల్ కుమార్ కోరారు. అవసరమైన వారు సెల్ 7901033399, 9908566845 లకు సంప్రదించగలరనితెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ మృతి

రోడ్డు ప్రమాదంలో అబ్కారి శాఖ హెడ్‌కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన పుంగనూరు–పలమనేరు జాతీయ రహదారి టోల్‌ప్లాజా సమీపంలోని కనుమలో గంగమ్మ గుడి వద్ద సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. సీఐ సుబ్బరాయుడు వివరాల మేరకు.. చిత్తూరు ఎక్సైజ్ శాఖలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దేవేంద్ర(32) మదనపల్లెలో కొనుగోలు చేసిన ఇంటి నివాస స్థల విషయమై వివాదం కావడంతో సోమవారం అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆలస్యంగా మదనపల్లె నుంచి చిత్తూరుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. పుంగనూరు సమీపంలో అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో దేవేంద్ర అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయమై బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్న భార్య లావణ్య మాట్లాడుతూ.. రామిరెడ్డిగారిపల్లెకు చెందిన శ్రీనివాసులురెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్‌ల వద్ద 2023లో భర్త దేవేంద్ర కొంత భూమిని కొనుగోలు చేశారు. అయితే భూమిని 2014, 2020లో వారు వేరే వారికి విక్రయించి డబ్బు తీసుకున్నారని, తనకు భూమిని చూపకుండా, డబ్బు తిరిగి ఇవ్వకపోవడంతో మదనపల్లె పోలీసులకు ఫిర్యాదు చేసి తిరిగి వస్తున్నట్లు భర్త చరవాణిలో చెప్పారని ఆమె తెలిపారు. మాట్లాడిన కొన్ని క్షణాల్లో ఈ ప్రమాదం జరిగిందని అనుమానం వ్యక్తం చేశారు. నా భర్త మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# హత్యకేసులో నిందితుడి అరెస్టు

తగ్గువారిపల్లె పంచాయతీ సాయినగర్‌లో ఈనెల 11న జరిగిన హత్యకేసులో నిందితుడు రోహిత్‌భాస్కర్‌ను మంగళవారం అరెస్టు చేశామని సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. మహారాష్ట్రలోని నాగపూర్ జిల్లావాసులు సంతోష్ ధర్మదాస్‌వర్మ, రోహిత్ భాస్కర్, అబ్దుల్‌హబీబ్‌రాయిన్ నెలన్నర క్రితం బంగారుపాళ్యం మార్కెట్ యార్డులో మామిడి కాయల వ్యాపారం, కూలీ పనుల కోసం వచ్చారు. తగ్గువారిపల్లె పంచాయతీ సాయినగర్‌లో అద్దెకు ఉంటున్నారు. ఈనెల 11న సంతోష్ ధర్మదాస్(45)కు రోహిత్ భాస్కర్ రూ.17,300 ఫోన్‌పే చేశాడు. మరో రూ.2,200 కోసం వారి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సంతోష్‌ను రోహిత్ కత్తితో పొడిచాడు. విషయాన్ని నిందితుడు యజమానికి తెలియజేశాడు. వారు సంతోష్‌ను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సమయంలో రోహిత్ పరారయ్యాడు. బెంగళూరు, చెన్నై జాతీయ రహదారిలోని పాలేరు పైవంతెన వద్ద నిందితుడు తిరుగుతుండగా సీఐ శ్రీనివాసులు, సిబ్బంది అరెస్టు చేశారు.

# రాయలసీమలో కరువు శాశ్వత నివారణే లక్ష్యం

**రాయచోటి , పెన్ పవర్ జూలై 14:** రాయలసీమలో నెలకొన్న కరువును శాశ్వతంగా నివారించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని కలెక్టరేట్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని జిల్లా కలెక్టర్లు జాయింట్ కలెక్టర్లతో కరువు నివారణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న 36 ప్రాధాన్యతా ప్రాజెక్టుల అమలుపై మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.మదనపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని... జిల్లాలో అమలు చేస్తున్న జలధార కార్యక్రమం పురోగతిని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో జలధార జలహారతి 100 రోజుల కార్యక్రమాలు పటిష్టంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.జలధార కార్యక్రమం ద్వారా చెరువుల పునరుద్ధరణ, అనుసంధానం వల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు సాగునీటి లభ్యత మెరుగుపడుతున్నదని తెలిపారు. విబిజీరామ్ జి తో ఈ కార్యక్రమాన్ని అనుసంధానించి నిరంతరం కొనసాగిస్తూ. వీలైనన్ని చెరువులను పరస్పరం అనుసంధానం చేయాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులతో జలధార కార్యక్రమాన్ని సమన్వయం చేసి, జిల్లాలో ఉన్న చెరువుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా రాయలసీమలో శాశ్వత కరువు నివారణే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు చేయాలని కలెక్టర్లు, శాఖల కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు.జలధార కార్యక్రమం ద్వారా 100 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 11,133 చెరువులు ఫీడర్ చానల్స్ తో భూగర్భ జలాలు పెరిగేలా పనులు చేసినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.జలధార కార్యక్రమాన్ని వేగవంతంగా అమలు చేసేందుకు ప్రతి జిల్లాకు తక్షణమే రూ.2 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ నిధులతో పాటు జిల్లాల్లో అందుబాటులో ఉన్న వివిధ శాఖల నిధులను సమన్వయం చేసుకుని జలధార కార్యక్రమాన్ని సమర్థవంతంగా పూర్తిచేయాలని సూచించారు.ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంతో చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ ఛానళ్ల అభివృద్ధి, నీటి నిల్వ సామర్థ్య పెంపు వంటి పనులను వేగవంతంగా చేపట్టి జలధార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డ్వామా పిడి వెంకటరత్నం, ఇరిగేషన్ శాఖ రిటైర్డ్ ఎస్ఇ వెంకటరామయ్య, జిల్లా భూగర్భ జల శాఖ ఈఈ సువర్ణ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.మదనపల్లికి విచ్చేసిన కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ కలెక్టరేట్‌లో.. జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా ప్రక్రియ పురోగతి, ఎన్నికల సన్నాహాలు, ఓటరు జాబితా నవీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, తంబళ్లపల్లి ఈఆర్వో మాధవ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.జిల్లాలో సర పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిరంతరం సమావేశాలు నిర్వహిస్తూ, ఈఆర్వోలు, ఏఆర్వోలు, బీఎల్ఓలతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టి ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. బీఎల్ఓల సహకారంతో జిల్లాల వేగంగా కొనసాగుతోందని వివరించారు.జిల్లాలో మొత్తం 12,32,436 ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేయగా, వాటిలో 12,05,362 ఫారాలు డిజిటలైజ్ చేసి 97.80 శాతం పురోగతి సాధించినట్లు కలెక్టర్ తెలిపారు. మిగిలిన ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ, మిగిలిన ఫారాల డిజిటలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి పోలింగ్ కేంద్రంల 100 శాతం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.బీఎల్ఏలు, బీఎల్ఓలతో మంగళవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహిం డబుల్ ఎంట్రీలు తదితర జాబితాలను అందజేసి, వాటిని క్షేత్రస్థాయిలో ధృవీకరించి పెండింగ్ అంశాలను పూర్తిచేయాలని సూచించారు.ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు చేపట్టాలని సమావేశంలో అధికారులకు సూచించారుఈ సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఓ అనితా కుర్కేజ, ఏఎస్ఓ ఉదిత్ కుమార్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ పీర్ మున్నీ, సిబ్బంది పాల్గొన్నారు.

## బోధి పాఠశాలలో విజయవంతంగా నిర్వహించిన ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమం



**పిడుగురాళ్ల, పెన్ పవర్ జూలై 14 :** పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు గ్రామం లోని బోధి పాఠశాల ప్రాంగణంలో ఆధార్ అప్‌డేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు పరిసర ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేషన్, ఫోటో అప్‌డేషన్, పేరు, పుట్టిన తేదీ, చిరునామా తదితర ఆధార్ వివరాల సవరణ సేవలు అందించబడ్డాయి. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒకే చోట ఆధార్ సేవలను పొందగలిగారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమయం, ప్రయాణ ఖర్చు ఆదా కావడంతో పాటు, ప్రభుత్వ సేవలు మరియు విద్యా సంబంధిత అవసరాలకు సరైన ఆధార్ వివరాలు ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, "విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలను బోధి పాఠశాల ఎల్లప్పుడూ నిర్వహిస్తూ ఉంటుంది. ఆధార్ వివరాలు సక్రమంగా ఉండటం ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరం. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహించేందుకు పాఠశాల కట్టుబడి ఉంటుంది." అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఆధార్ సేవా సిబ్బందికి, పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, సిబ్బందికి మరియు సహకరించిన తల్లిదండ్రులకు బోధి పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

# డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ గడువు మరో 10 రోజులు పొడిగింపు

**అర్హులైన ప్రతి ఓటరు వివరాలు ఖచ్చితంగా నమోదు చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**డ్రాఫ్ట్ ఓటరు జాబితాతో పాటు ఏ ఎస్ డి జాబితాను జూలై 31న ప్రచురిస్తాం...**

**ఆధారాలతో అభ్యంతరాలు దాఖలు చేస్తే పూర్తిస్థాయి విచారణ అనంతరం నిర్ణయం : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి, పెన్ పవర్ జూలై 14 :** ఓటర్ల సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి వివరాల సేకరణ గడువును భారత ఎన్నికల సంఘం మరో 10 రోజులు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఈ ప్రక్రియ దాదాపు పూర్తయిందని, చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో మిగిలిన కొద్దిపాటి వివరాల సేకరణ కూడా నేటితో ముగుస్తుందని చెప్పారు. జిల్లాలో ఇంకా మ్యాపింగ్ కాని 2.02 లాక్స్ మంది ఓటర్లకు నోటీసులు జారీ చేసి, ధ్రువీకరణ పత్రాల సమర్పణకు అవకాశం కల్పిస్తామన్నారు. అలాగే బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు సంయుక్తంగా ధ్రువీకరించిన ఆచూకీ లేని, వలస వెళ్ళిన, మరణించిన మరియు డూప్లికేట్ ఓటర్ల జాబితాను, ముసాయిదా ఓటరు జాబితాతో కలిపి జూలై 31న ప్రచురిస్తామని వెల్లడించారు. ఎవరి పేరైనా పొరపాటున ఈ జాబితాలో చేరితే, నివాస ఆధారాలతో అభ్యంతరాలు దాఖలు చేయవచ్చుని, పూర్తి విచారణ అనంతరం అధికారులు తుది నిర్ణయం తీసుకుంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ అదనపు గడువును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శారదా దేవి, జిల్లా రెవెన్యూ జి. నర్సింహులు, వివిధ నియోజకవర్గాల ఎన్నికల అధికారులు మరియు తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్, జనసేన, బిజెపి, కాంగ్రెస్, సిపిఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్ ఇవ్వలేదని ప్రాణం తీశారు



మద్యంలోకి స్నాక్స్ తెచ్చుకోడానికి బైక్ ఇవ్వనందుకు ఒకరిని పాశవికంగా హతమార్చారు. మృతుడికి.. నిందితులకు ఎలాంటి పరిచయం లేకపోయినా మత్తులో బండరాయితో మోది నీ ముఖం ఎలా ఉందో చూసుకుంటావా అంటూ హింసించి హతమార్చారు. ఈ ఘటనలో ఇద్దరు నిందితులతోపాటు ఆధారాలు నాశనం చేసేందుకు సహకరించిన మరో యువకుడిని అరెస్టు చేసినట్లు అదనపు ఎస్పీ రవి మనోహరాచారి తెలిపారు. ఓటేరులో జరిగిన హత్యకేసు వివరాలను మంగళవారం మీడియాకు వెల్లడించారు. కర్నూలు జిల్లా ఆదోని మండలం మదిరె గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు (36) ఏడేళ్లుగా తిరుపతిలో ఉంటూ మేస్త్రీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఈనెల 9న రాత్రి ఇంటి నుంచి బైక్‌పై బయటకు వెళ్లిన అతను జాతీయ రహదారి పక్కన ఖాళీ స్థలంలో కూర్చొని మద్యం తాగుతున్నారు. అదే సమయంలో ఓటేరుకు చెందిన ఉప్పుసెట్టి ఆకాష్ (24), శ్రీనివాసపురానికి చెందిన రాఘవేంద్ర (20) మద్యంతో అక్కడికి వచ్చారు. అవసరమైన తినుబండారాలు తెచ్చుకునేందుకు.. అక్కడే మద్యం తాగుతున్న శ్రీనివాసులును బైక్ ఇమ్మని అడిగారు. అతను నిరాకరించడంతో మత్తులో ఉన్న ఆ ఇద్దరూ బీరు సీసాలతో తలపై కొట్టారు. తర్వాత బండరాయితో ముఖంపై మోదుతూ వీడియో తీసుకున్నారు. అనంతరం వీడియోను రక్తగాయాలతో మూలుగుతున్న అతనికి చూపించే ప్రయత్నం చేశారు. జరిగిన ఘటనను యోగిమల్లవరం గ్రామానికి చెందిన జయవేలు రాజ (20)కు చెప్పడంతో.. అతను ఆధారాలు నాశనం చేసేందుకు యత్నించాడు. సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించి సోమవారం రాత్రి ఆర్సీపురం కూడలిలో అరెస్టు చేశారు. వారి నుంచి ద్విచక్ర వాహనం, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు.

## గుర్తు తెలియని వృద్ధుడి శవం లభ్యం

విడపనకల్లు: హంచనహాల్ సమీపంలో మంగళవారం 63వ జాతీయ రహదారి పక్కన జీబీసీ ప్రధాన కెనాల్ వద్ద వృద్ధుడి శవం లభ్యమైంది. రోడ్డు పక్కన గుంతకల్లు బ్రాంచి ప్రధాన కాలువ పక్కన ముళ్ల పొదల మధ్య పడి ఉన్న వృద్ధుడి శవాన్ని గుర్తించి స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. విడపనకల్లు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు శవాన్ని పరిశీలించారు. ఎలాంటి ఆనవాళ్లు లేకపోవడంతో అనాథ శవంగా గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అశ్వత్థంలో 20న బహిరంగ వేలం

పెద్దపప్పూరు: మండలంలోని అశ్వత్థ నారాయణ క్షేత్రంలో ఈనెల 20న టెంకాయల విక్రయం, కొబ్బరిచిప్పల పోగుచేసుకొను హక్కు కోసం బహిరంగ వేలం పాట ఉంటుందని ఈఓ సుబ్రమణ్యం, పాలకమండలి సభ్యులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాఘమాసం మినహా విడి దినాల్లో మాత్రమే ఈ షరతు వర్తిస్తుందన్నారు. వేలంలో పాల్గొనేవారు టెంకాయల విక్రయానికి రూ.50 వేలు, కొబ్బరి చిప్పల పోగు చేసుకునేందుకు రూ.లక్ష డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు.

# రజకుల భూములను ఆక్రమిస్తే సహించం : ఐకాసా నాయకులు



**ఆళ్లగడ్డ, పెన్ పవర్ జూలై 14 :** కులమతాలకు అతీతంగా సర్వ మతాలవారు రజకులను తమ ఇంటి ఆడపడుచు గా భావిస్తారు అలాంటి రజకుల భూములపై కన్నేస్తే సహించబోమని అఖిలభారత రజక సంఘం నాయకులు నాగేంద్ర పేర్కొన్నారు. ఆళ్లగడ్డ మండల పరిధిలోగల బత్తలూరు గ్రామంలో ఒకపక్క కులవృత్తి చేసుకుంటూ మరో ప్రక్క ప్రభుత్వం తమకు ఇచ్చిన భూములలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్న రజకులకు చెందిన భూములను అదే బత్తలూరు గ్రామానికి చెందిన కొంతమంది అగ్రవర్ణాల వారు కబ్జా చేసుకున్నారు పలు సంవత్సరాల నుండి రజకులను తమ సొంత పొలాల వద్దకు కూడా రాకుండా తమ పరపతి పలుకుబడితో అడ్డుపడుతూ భూములకు దూరంగా ఉంచుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాలకుల వద్దకు తమ మొరను తీసుకొని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోకపోవడంతో అఖిలభారత రజక సంఘం నాయకుల దృష్టికి బాధితులు సమస్యను తీసుకుని వెళ్లి తామపడుతున్న గోసను వెల్లబోసుకున్నారు. విషయం తెలుసుకున్న అఖిలభారత రజక సంఘం రాయలసీమ ఇంచార్జ్ నాగేంద్ర ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాషా, బీసీ సంఘం నాయకుడు సుబ్బయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బి చంద్రశేఖర్ తదితర కుల, మత సంఘాల నాయకులతో కలిసి వివాదాస్పద భూమిని బాధితులతో కలిసి పరిశీలించారు. అక్కడ వారు ఎదుర్కొన్న సమస్యలను వారి ద్వారానే విని ప్రజాసంఘాల నాయకులు చల్లించి పోయారు. రజకులు తాము ఉతికిన బట్టలను ఆరబోసుకోవడానికి సైతం స్థలం లేక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మహిళలు బోరున విలపించారు. ఈ సందర్భంగా ప్రజాసంకల్ప నాయకులు బీరువాల భాష సుబ్బయ్య నాగేంద్ర లు మాట్లాడుతూ అగ్రవర్ణాల దౌర్జన్యం అణగారిన వర్గాల వారిపై ఇకా ఎంతకాలం సాగదని అన్నారు. నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గ్రామంలో ఇంత దాష్టకం జరుగుతున్న స్థానిక సచివాలయ సిబ్బంది కానీ ఎమ్మార్వో కార్యాలయం వారు కానీ స్పందించడం లేదంటే అవతలి వారి పలుకుబడి పరపతి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని అన్నారు. రజకులకు చెందిన భూములను వారికి తిరిగి అప్పగించకపోతే రాజ్యాంగబద్ధంగా చట్టానికి లోబడే అక్రమార్కులపై న్యాయపోరాటం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఈ ఘటనపై తక్షణమే స్పందించి బాధితులను పరామర్శించి భూ ఆక్రమణకు పాల్పడిన భూ బకాసురులపై తగిన చర్యలు తీసుకోవాలని వినమ్రతా పూర్వకంగా కోరుకుంటున్నామని ఐకాసా నాయకులు మీడియా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష బీసీ సంఘం నాయకుడు సుబ్బయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్, మాల మహానాడు జిల్లా జాయింట్ సెక్రెటరీ రాజేష్, రజక సంఘం సభ్యులు చిన్న పాములేటి, శీను ,రాజా , చిన్న దిబ్బన్న, జాల శేఖర్, సుబ్బారాయుడు, వెంకటసుబ్బయ్య, నరసింహుడు, పామన్న, పాములేటి, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ ఆది నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని దుర్మరణం



మరో కొన్ని గంటల్లో ఎంచుకున్న లక్ష్యానికి చేరువయ్యే గడియలు ఆసన్నమయ్యాయి. విధులు ముగించుకుని వస్తున్న తల్లిని తీసుకొచ్చి ఎప్‌సెట్ కౌన్సెలింగ్‌కు హాజరు కావడానికి సిద్ధం కావాల్సిన తరుణం.. ఉత్సాహంగా బైక్‌పై వెళ్లిన ఆ విద్యార్థి తల్లిని తీసుకొచ్చే ప్రయత్నంలో బస్సు రూపంలో మృత్యువు వెంటాడింది. ఈ ఘటన మంగళవారం పీలేరు పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ వెంకటేశ్వర్లు కథనం మేరకు.. స్థానిక ఇందిరానగర్‌లో నివసిస్తున్న రహీమున్నీసా పాత బస్టాండు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిని. విధులు ముగించుకుని వస్తున్న తల్లిని తెచ్చేందుకు ఆమె చిన్న కుమార్తె హసీన్‌తాజ్(18) బైక్‌లో బస్టాండ్‌కు చేరుకునే సమయంలో అదుపుతప్పి కిందపడిపోయింది. గమనించదని సదుంకు వెళ్లే బస్సు డ్రైవర్.. వాహనాన్ని కదిలించడంతో బస్సు ముందు చక్రాలు విద్యార్థిపై ఎక్కాయి. తీవ్రగాయాలతో ఉన్న విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఇటీవల విద్యార్థి ఇంటర్ పూర్తి చేసి ఎప్‌సెట్‌లో మంచి ర్యాంకు సాధించడంతో బుధవారం కౌన్సెలింగ్‌కు హాజరు కావాల్సి ఉంది. ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలి

బెళుగుప్ప: రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి సాలురెడ్డి సూచించారు. మండలంలోని గ్రామాల్లో ప్రస్తుత ఖరీఫ్‌లో సాగైన కంది, ఆముదం తదితర పంటలను జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఏడీఏ యల్లప్పతో కలసి మంగళవారం పరిశీలించారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం పంటలపై ఏవిధంగా ఉందో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సస్యరక్షణ చర్యలపై 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా రైతులకు జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. రైతులకు సబ్సిడీతో డీఏపీ, యూరియా లాంటివి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రతి రైతూ పంటల బీమా, ఈక్రాప్ బుకింగ్‌లను తప్పకుండా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ పృథ్వీసాగర్, ఏఓ రాజేష్ నాయక్, సహకార సంఘ అధ్యక్షుడు కంచిరాముడు, ఎంపీఈఓలు నాగమణి, శ్రీదేవి, రజిత, వీహెచ్‌ఏ అనిల్, రైతులు పాల్గొన్నారు.

## చీనీ తోటకు నిప్పు

సింహాద్రిపురం : మండలంలోని బిదినంచర్ల గ్రా మంలో మంగళవారం సాయంత్రం రైతు ఎన్.నా గేశ్వరరెడ్డి చీని తోటకు నిప్పు అంటుకుంది. బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తనకున్న 2 ఎకరాల పొలంలో తొమ్మిదేళ్ల చీనీచెట్లకు కాపు బాగావచ్చింది. కొన్ని రోజుల్లో కాయలు విక్రయించి మంచి ఆదాయం వస్తుందన్న రైతు ఆశలు ఆడియాశలయ్యాయి. మంగళవారం సాయంత్రం రైతు నాగేశ్వరరెడ్డి తన తోట వద్దకు వెళ్లి చూడగా అప్పటికే చీనీ తోటలో మంటలు పూర్తిగా వ్యాపించాయి. తోటకు అమర్చిన డిప్పు పరికరాలు, మంచి దిగుబడి ఉన్న చీనీచెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటిన ట్రాక్టర్ల స్ప్రేయర్లతో మంటలను అదుపు చేశారు. అయితే అప్పటికే రైతుకు జరగాల్సిన నష్టం జరిగింది. ఈ విషయాన్ని ఎస్ఐ డాక్టర్ నాయక్‌కు బాధిత రైతు తెలిపాడు. ఈ తోటలో అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా.. లేదా ఆకతాయిలు చేశారనేది తెలియాల్సి ఉంది. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువులు రైతులు కోరుతున్నారు.

# యువకుడి ఆత్మహత్య

వేంపల్లె : స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న హెయిర్ కటింగ్ సెలూన్ షా పులో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని నూతన కాల్వ శశివర్ధన్ (25) ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. చక్రాయ పేట మండలం కె.రాజుపల్లెకు చెందిన నూతన కాల్వ రెడ్డెప్ప జయమ్మ దంపతుల కుమారుడు శశివర్ధన్ వేంపల్లెలోని శివశంకర్ హెయిర్ కటింగ్ షె లూన్ షాపులో పని చేసేవాడు. తండ్రి రెడ్డెప్ప రెండేళ్లక్రితం మృతి చెందాడు. తల్లి జయమ్మ కూలి పనులు చేసుకునేది. ఈ క్రమంలో మంగళవారం షెలూన్ కటింగ్ షాపు యజమాని శివశంకర్ మధ్యాహ్నం ఇంటికి వెళుతూ సాయంత్రం షాపును మూసి వేసి ఇంటికి వెళ్లమని చెప్పి మృతుడి చేతికి తాళాలు ఇచ్చాడు. సాయంత్రం షాపులో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేకున్నాడు. రాత్రి ఇంటికి రాకపోవడంతో తల్లి జయమ్మ కుమారుడు ఫోన్ ఎత్తక పోవడంతో షాపు యజమానికి ఫోన్ చేసి తన బిడ్డ ఇంటికి రాలేదని అడిగింది. దీంతో శివశంకర్ షాపు వద్దకు వచ్చి చూడగా శశివర్ధన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు జయమ్మతో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా తన చావుకు ఎవరూ కారకులు కారు అని లేఖ మృతుడి జేబులో చిక్కిందని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోష్టు మార్టం నిమిత్తం వేంపల్లెలోని ప్రభుత్వ అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.

## వేల్పుల రాము కేసు విచారణ ఆగస్టు 7కు వాయిదా

**కింది కోర్టు రివ్యూ ఉత్తర్వుల సవాల్‌కు సుప్రీం అనుమతి**

**గతంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసును కొట్టివేసిన ఏపీ హైకోర్టు**

**లింగాలలో రెండు తలల పాము**

లింగాల : వైఎస్సార్ కడప జిల్లాలోని మండల కేంద్రమైన లింగాలలోని అల్లీ పీరా అనే రైతు పొలంలో మంగళవారం అరుదైన రెండు తలల పాము కనిపించింది. దీన్ని చూసేందుకు పరిసర ప్రాంతాల పొలాల్లోని రైతులు తరలి వచ్చారు. ఇలాంటి రెండు తలల పాము ఇదే మొదటి సారిగా కనిపించిందని రైతు తెలిపాడు. గతంలో రెండు తలల పాము పట్టి ఇస్తే అధిక డబ్బులు ఇస్తామని ప్రచారాలు సాగాయి. అయితే రైతులు దాన్ని చంపివేయడం జరిగింది. ఈ పాము సామాన్యంగా కరవదని, కరిస్తే ఈ పాము విష ప్రభావంతో మనుషుల ప్రాణాలకు ప్రమాదం సంభవించే అవకాశం ఉందని రైతులు తెలిపారు. ఇలాంటి పాములు ఎక్కడ ఇంతవరకు కనిపించలేదని, ప్రస్తుతం ఈ పాము కనిపించిందని, ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయోనని రైతులు భయాందోళన చెందుతున్నారు.

## ఇద్దరు విద్యార్థులు అదృశ్యం

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని మోరగు డి గ్రామానికి చెందిన దినకర్ మరో విద్యార్థి ప్ర సాద్ స్నేహితులు. వీరు జమ్మలమడుగు పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారు. సోమవారం పాఠశాలకు వెలుతున్నామని చెప్పిన వీరు పాఠశాలకు వెళ్లకుండా సోమవారం సాయంత్రం కూడా ఇంటికి రాలేదు. దీంతో తల్లిదండ్రులు మంగళవారం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంగళవారం మధ్యాహ్నం ఇద్ద రు విద్యార్థులు తిరుపతిలో ఉన్నట్లు వారు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు.

# తిరుపతి జిల్లాలో త్వరలో ప్రారంభం కానున్న రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం

పాఠశాల ఆరోగ్య పరీక్షలు (0--18 సంవత్సరాలు)
38 ఆరోగ్య పరిస్థితుల గుర్తింపు -- ప్రతి చిన్నారికి సమగ్ర ఆరోగ్య భద్రతే లక్ష్యం
జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్.



**తిరుపతి, పెన్ పవర్ జూలై 14 :** తిరుపతి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి గాను పాఠశాల ఆరోగ్య పరీక్షల కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా త్వరలోనే ప్రారంభించనున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్ తెలిపారు. స్థానిక జిల్లా కార్యాలయంలో దీనికి సంబంధించిన గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని మొత్తం 2,35,745 మంది చిన్నారులకు వైద్య బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లి ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. ఇందుకోసం సిబ్బందికి ఇప్పటికే ప్రత్యేక శిక్షణ పూర్తయిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా చిన్నారులలో పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, బాల్య వ్యాధులు, ఎదుగుదల లోపాలు అనే నాలుగు ప్రధాన విభాగాల కింద మొత్తం 38 రకాల ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తిస్తారు. ముఖ్యంగా గుండె లోపాలు, పెదవి చీలిక, రక్తహీనత, చూపు, వినికిడి లోపాలు, మాట ఆలస్యం కావడం వంటి సమస్యలు ఉన్నట్లు తేలితే, ఆ చిన్నారులను జిల్లా ముందస్తు సహాయ కేంద్రానికి లేదా ఉన్నత ఆసుపత్రులకు పంపి ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా చికిత్స, శస్త్రచికిత్సలు, పునరావాస సేవలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. వి. బాలకృష్ణ నాయక్, కార్యక్రమ అధికారి డా. రెడ్డి ప్రసాద్, సహాయ కేంద్ర మేనేజర్ డా. ఆర్. గుణశేఖర్, ఆరోగ్య సిబ్బంది రత్నాకర్, సుబ్బరాజు, వెంకటేష్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముంబయిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి కందుల దుర్గేష్..
త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష
శస్త్ర చికిత్స జరిగిన ఈ పరిస్థితుల్లోనూ ప్రజాసేవ, పార్టీ నిర్మాణం, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి దుర్గేష్



**అమరావతి, పెన్ పవర్ జూలై 14:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శించారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకుంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'నామ్‌స్టే' పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత...: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్.



**తిరుపతి, పెన్ పవర్ జూలై 14 :** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నామ్‌స్టే' కార్యక్రమాన్ని పారిశుద్ధ్య కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. స్థానిక పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించిన నామ్‌స్టే దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వారి సామాజిక, ఆర్థిక భద్రత కోసమే ఈ పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కార్మికులకు గుర్తింపు కార్డులు, ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు, రక్షణ పరికరాల ( పి పి ఈ కిట్లు) పంపిణీతో పాటు రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. అలాగే, వ్యర్థాల సేకరణ వాహనాల కొనుగోలుకు రూ. 5 లక్షల వరకు వడ్డీ రాయితీ రుణాలు, వారి పిల్లలకు 10వ తరగతి వరకు ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందుతాయని స్పష్టం చేశారు. అర్హులైన వారంతా తమ ఆధార్, బ్యాంక్ వివరాలతో పంచాయతీ కార్యదర్శుల వద్ద వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని కార్మికులకు రూ. 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన అధికారులను కలెక్టర్ అభినందించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవితో కలిసి కార్మికులకు కొబ్బరి నూనె, డెటాల్, సబ్బులు, మాస్కులు తదితర భద్రతా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సురేష్ నాయుడు, ఇతర అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇవాళ్టి నుంచి దుర్గమ్మకు ఆషాడ సారె



**విజయవాడ, పెన్ పవర్ జూలై 14 :** ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాఢ మాస మహోత్సవాలు ఆగష్టు 12 వరకు వైభవంగా జరగనున్నాయి. ఆషాఢ మహోత్సవాల ప్రారంభం సందర్భంగా ఉదయం 07:30 గంటల నుంచి 07:45 గంటల మధ్య ఘాట్ రోడ్ వద్ద ఆలయ అర్చకులు వేద పండితులు అమ్మవారికి పట్టుచీరను సమర్పించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం ఉత్సవాల పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమవుతాయి. ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం..కనకదుర్గ అమ్మవారు ఆంధ్రప్రదేశ్ లో విజయవాడ నగరానికి ఆధ్యాత్మిక కేంద్రం. కృష్ణా నది తీరాన ఉన్న ఈ పుణ్యక్షేత్రం గురించి కాలికా పురాణం, దుర్గా సప్తశతి వంటి గ్రంథాల్లో ఉంది. అమ్మవారు ఇక్కడ స్వయంభువుగా వెలసినట్టు స్థలపురాణం. ఇక్కడ దుర్గాదేవి మహిషాసుర మర్దిని రూపంలో ఎనిమిది భుజాలతో, ఆయుధాలు ధరించి భక్తులకు దర్శనమిస్తుంది. శక్తి, సంపద, కరుణను భక్తులకు ప్రసాదించే అమ్మగా పూజలందుకుంటోంది దుర్గమ్మ. ఏటా ఆషాఢ మహోత్సవాల్లో భాగంగా శాకాంబరి ఉత్సవాలు అత్యంత పవిత్రంగా జరుగుతాయి. ఈ సమయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, శాస్త్రోక్త విధానాలు, వేదపండితుల సమక్షంలో హోమాలు,అభిషేకాలు జరుగుతాయి. అమ్మవారికి పట్టుచీర సమర్పించే కార్యక్రమంతో వేడుక మొదలవుతుంది. ఈ ఉత్సవాలు భక్తి, వైభవం, సంగీతం, నృత్యాలతో నిండి ఉంటుంది. లక్షలాది భక్తులు దర్శనం చేసుకుని అమ్మవారి అనుగ్రహం పొందుతారు. ఇంద్రకీలుడు తపస్సు చేసిన ప్రదేశం కావడంతో ఇంద్రకీలాద్రి అయింది. దుర్గా దేవి మహిషాసురుడిని సంహరించి ఈ ప్రాంతాన్ని రక్షించినట్టు పురాణాలు చెబుతున్నాయ్. ఏటా శరన్నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతాయి. ఆషాఢ మాస ఉత్సవాలకు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. ప్రత్యేక సేవలు, మొక్కులు చెల్లించుకోవడం ద్వారా భక్తులు శుభాలు పొందుతారు.ఆషాఢ మహోత్సవాలు నిర్వహణ ప్రాచీన సంప్రదాయం. ఈ ఉత్సవాలు దుర్గా దేవి శక్తి, సంపద, రక్షణ స్వరూపాన్ని ఆరాధించేందుకు నిర్వహిస్తారు. ఆషాఢ మాసంలో అమ్మవారిని శాకాంభరి రూపంలో ప్రత్యక్షమై సమస్త మానవాళికి ఆహార లోటు రాకుండా కాపాడుతుందని విశ్వాసం. చోళుల కాలంనాటి శాసనాల్లోనూ ఆషాఢ మాసోత్సవాల గురించి ఉంది. అంటే ఈ సంప్రదాయం శతాబ్దాలుగా కొనసాగుతోంది. పట్టుచీర సమర్పించడం ద్వారా ఉత్సవాలు ప్రారంభమవుతాయి. నెల రోజుల పాటూ శాస్త్రోక్తంగా పూజలు , హోమాలు, అభిషేకాలు నిర్వహిస్తారు. ఈ సమయంలో అమ్మవారికి వివిధ రకాల ఆహారాలు, పూలు, ఆభరణాలు సమర్పిస్తారు. పకృతి సమృద్ధిగా ఉండే ఈ నెలలో లక్షలాది భక్తులు ఉత్సవాల్లో పాల్గొని దుర్గమ్మ కృపకు పాత్రులవుతారు.

# ప్రాజెక్టులపై దమ్ముంటే చర్చకు రండి



**విజయవాడ, పెన్ పవర్ జూలై 14 :** రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో వైసీపీ ఇప్పుడు కొత్త డ్రామాకు తెరలేపిందని, ఐదేళ్ల పాలనలో వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసి ఇప్పుడు సమీక్షల పేరుతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తోందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయలసీమ ప్రాజెక్టులపై తాము చేసిన ఖర్చు, వైసీపీ హయాంలో జరిగిన నిర్లక్ష్యంపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, దమ్ముంటే రావాలని ఆయన సవాల్ విసిరారు. ఈరోజు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సోమిరెడ్డి మాట్లాడుతూ... వైసీపీ ప్రభుత్వంపై, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర విమర్శలు చేశారు. 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్జీటీ) రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఆర్ఎల్ఐఎస్) పనులపై స్టే ఇచ్చిందని సోమిరెడ్డి గుర్తుచేశారు. "అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అల్లుడు, మంత్రి హరీశ్ రావు తామే 18 లేఖలు రాసి, కేసులు వేసి ఆర్ఎల్ఐఎస్ పనులను ఆపించామని ఆనాడు 'నమస్తే తెలంగాణ' పత్రికలో గొప్పగా చెప్పుకున్నారు. మరి, కేసీఆర్‌తో స్నేహంగా ఉన్న జగన్.. ఆ స్టేను నాలుగేళ్ల పాటు ఎందుకు ఎత్తివేయించలేకపోయారు? ఇప్పుడు అధికారం కోల్పోయాక 'గొడ్డలి పార్టీ' నాయకులు సమీక్షలు, రౌండ్ టేబుల్ సమావేశాల పేరుతో కొత్త నాటకాలు ఆడుతున్నారు. ఈ సమీక్షలు మీ తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టుకుని, ఐదేళ్లలో మీరేం చేశారో ఆత్మపరిశీలన చేసుకోండి" అని సోమిరెడ్డి ఎద్దేవా చేశారు. టీడీపీ ప్రభుత్వానికి, వైసీపీ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై ఉన్న చిత్తశుద్ధికి ఖర్చు చేసిన నిధులే నిదర్శనమని సోమిరెడ్డి పేర్కొన్నారు. "మేం అధికారంలోకి వచ్చిన వెంటనే 24 నెలల్లోనే ప్రాజెక్టులపై రూ. 12,484 కోట్లు ఖర్చు చేశాం. మరో రూ. 10 వేల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం. కానీ మీరు 2019 నుంచి 2024 వరకు ఎంత ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? వైసీపీ నేత, ఉరవకొండ ఇన్‌ఛార్జ్ విశ్వేశ్వర్ రెడ్డే స్వయంగా తమ ప్రభుత్వ హయాంలో సీమకు ఏమీ చేయలేకపోయామని అంగీకరించారు. దీన్నిబట్టి చూస్తే రాయలసీమకు ద్రోహం చేసింది ఎవరో స్పష్టమవుతోంది" అని విమర్శించారు.తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని అత్యధికంగా పూర్తి చేసింది స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు అని సోమిరెడ్డి గుర్తుచేశారు. "జగన్ రెడ్డి జీఓ 365 పేరుతో రాయలసీమలోని 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను రద్దు చేశారు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోతే 39 మంది ప్రాణాలు కోల్పోయారు. కృష్ణా జలాల్లో మిగులు జలాలు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్‌కు లేఖ రాసి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీమకు తీరని అన్యాయం చేశారు. జలయజ్ఞం పేరుతో మీరు చేసింది ధనయజ్ఞం మాత్రమే" అని ఆరోపించారు. మైక్రో ఇరిగేషన్‌ను చంపేశారు : రాయలసీమ వంటి కరవు ప్రాంతానికి అత్యంత కీలకమైన మైక్రో ఇరిగేషన్ (బిందు, తుంపర సేద్యం) పథకాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని సోమిరెడ్డి మండిపడ్డారు. "చంద్రబాబు హయాంలో 5 ఎకరాల సబ్సిడీని 10 ఎకరాలకు పెంచి, డ్రిప్ ఇరిగేషన్‌లో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపాం. కానీ జగన్ రాగానే ఆ పథకాన్ని రద్దు చేశారు. దీంతో రాయలసీమ రైతులు తీవ్రంగా నష్టపోయారు. పులివెందుల రెడ్లే తన వద్దకు వచ్చి ఈ విషయం అడుగుతున్నారని అప్పటి వ్యవసాయ మంత్రి కన్నబాబు జగన్‌తో చెప్పినా, 'నీ పని నువ్వు చూసుకో' అని విసుక్కున్నారంటే సీమ రైతులపై ఆయనకు ఎంత ప్రేమ ఉందో అర్థమవుతోంది" అని సోమిరెడ్డి అన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టిందని సోమిరెడ్డి తెలిపారు. "నిర్వీర్యమైన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాం. కృష్ణా డెల్టాకు నీళ్లు లేకపోతే పట్టిసీమ ద్వారా 7 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నాం. రూ. 35,313 కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చంద్రబాబు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. సాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నిజాయతీగా, కష్టపడి పనిచేస్తున్నారు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూసే వైసీపీ నేతలకు రాయలసీమ పేరు ఎత్తే అర్హత కూడా లేదు" అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

## భారీ చోరీ.. 115 గ్రాముల బంగారం అపహరణ

మేడికొండూరు: మేడికొండూరు మండలం పాలడుగు గ్రామంలో భారీ చోరీ జరిగింది. గ్రామానికి చెందిన ఆమతి అప్పారావు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటికి తాళం వేసి హైదరాబాద్ వెళ్లారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాన్ని పగులగొట్టి 115 గ్రాముల బంగారం, 492 గ్రాముల వెండి, రూ.వేలు నగదు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

## మైనర్‌ను బెదిరించి అత్యాచారానికి పాల్పడిన యువకుడు

### నిందితుడిపై పోక్సో కేసు నమోదు

మైనర్‌ను బెదిరించి అత్యాచారానికి పాల్పడిన యువకుడిపై జి.కొండూరు పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు.. ఏలూరు జిల్లా నూజివీడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన కొన్ని కుటుంబాలు ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలంలోని ఓ గ్రామంలో ఇటుక బట్టీల్లో పని చేసేందుకు అయిదు నెలల కిందట వచ్చాయి. వీరిలో ఓ కుటుంబానికి చెందిన బాలిక స్నానం చేస్తుండగా బట్టీల్లో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసే మందా సందీప్ కుమార్(23) ఫొటోలు, వీడియోలు తీసి ఆమెను బెదిరించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. తర్వాత పనులు లేకపోవడంతో బాలిక వారి సొంతూరుకు వెళ్లింది. ఈ క్రమంలో ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆమెను సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి గర్భం దాల్చినట్లు నిర్ధారించారు. దీంతో బాలికను కుటుంబ సభ్యులు మందలించగా జరిగిన విషయం చెప్పింది. వెంటనే వారు జి.కొండూరు పోలీసులను శనివారం ఆశ్రయించి ఫిర్యాదు చేయగా యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. మైలవరం కోర్టులో సోమవారం హాజరు పరచగా న్యాయమూర్తి నిందితుడికి రిమాండ్ విధించగా నూజివీడు సబ్‌జైలుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో జూలై 17న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయం వెలుపల తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. కాగా, స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తితిదే జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధులే లక్ష్యంగా దోపిడీలు

### నకిలీ పోలీసుల పట్టివేత



తెనాలి టౌన్: మేం పోలీసులం.. నీ బండిలో గంజాయి ఉందని సమాచారం అందింది. చెక్ చేయాలంటూ వృద్ధులే లక్ష్యంగా దోపిడీలు చేస్తున్న నకిలీ పోలీసులను, అంతర్ జిల్లాల నేరస్థులను తెనాలి పోలీసులు అరెస్టు చేశారు. తెనాలి గ్రామీణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ బి.జనార్ధనరావు వివరాలు తెలిపారు. ఈ నెల 7వ తేదీ మధ్యాహ్నం తెనాలి ఆటోనగర్ ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై వెళుతున్న పెద్దాయనను ఇద్దరు వ్యక్తులు పోలీసులమని బెదిరించి రూ.50 వేలు, అదే రోజు దుగ్గిరాల వద్ద మరో వృద్ధుడి వద్ద నుంచి ఇదే తరహాలో రూ.7 వేలు దోచుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. సత్వరం రంగంలోకి దిగిన తెనాలి పోలీసులు ఈ తరహా నేరాలకు పాల్పడే వారి చిత్రాలను బాధితులకు చూపించి కొందరిని గుర్తించారు, అదే విధంగా ఆయా మార్గాల్లో సీసీ కెమెరాల ఫుటేజీని విశ్లేషించారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా చీరాలకు చెందిన కిరణ్ కుమార్, మురళిగా గుర్తించి వారి వద్ద నుంచి చోరీ సొత్తు రూ.57 వేలు, ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. నేర చరిత్ర: నిందితులు గత కొంత కాలంగా ఇదే విధంగా పోలీసులమని బెదిరిస్తూ దోచుకుంటున్నారు. కిరణ్ కుమార్‌పై ఇప్పటికే 12 కేసులు ఉన్నాయి. వాటిల్లో ఐదు కేసులు ఇదే తరహాలో పెద్దలను దోచుకున్నవి కాగా ఒకటి అత్యాచార కేసు ఉంది. ఇతర కేసుల్లో పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అయినా తీరు మారక నేరాలు కొనసాగిస్తున్నాడు. ఇతనిపై గుంటూరు, చీరాల, వేటపాలెం, ఇంకొల్లు, ఒంగోలు, నందిగామ తదితర ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. రెండో నిందితుడు మురళి గతంలో బీఎస్ఎఫ్‌లో పని చేశాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారి సులభ సంపాదనకు తన చిన్ననాటి స్నేహితుడైన కిరణ్ కుమార్‌తో జత కట్టాడు. త్వరగా భయపెట్టవచ్చని, తమను సులభంగా గుర్తించరని వృద్ధులను లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. వారి వద్ద ఉన్న మొత్తం నగదు కాకుండా కొంత మొత్తాన్ని మాత్రమే దోచుకోవడం ద్వారా, పెద్దలు పోలీసుల వరకు వెళ్లకుండా సర్దుకుపోతారులే అనుకున్నారు. కేసును వేగంగా ఛేదించిన తెనాలి గ్రామీణ పోలీస్ సర్కిల్ అధికారులు, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు. డీఎస్పీ వెంట సీఐ షేక్. నాయబరసూల్, ఎస్సై కె.ఆనంద్, సిబ్బంది ఉన్నారు.

## పొక్లెయిన్ తగిలి విద్యార్థిని దుర్మరణం

సత్తెనపల్లి మండలం కంటెపూడి వద్ద రహదారి విస్తరణ పనులు చేస్తున్న పొక్లెయిన్ బకెట్ తగిలి దోనె లలితశ్రీ (21) అనే విద్యార్థిని దుర్మరణం చెందారు. పొన్నూరు మండలం మామిళ్లపల్లికి చెందిన విజయకుమారి, రమేష్‌బాబు దంపతుల కుమార్తె లలితశ్రీ కంటెపూడిలోని నలంద విద్యాసంస్థల్లో బీఫార్మసీ చదువుతూ అదే గ్రామంలో ఉంటోంది. సోమవారం సాయంత్రం వంట సరకుల కోసం రహదారిపైకి వస్తుండగా పొక్లెయిన్ చోదకుడి నిర్లక్ష్యంతో బకెట్ బలంగా ఆమెను ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆమెను తోటి విద్యార్థినులు సత్తెనపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి ఆమె మృతి చెందింది. ఘటనా స్థలాన్ని గ్రామీణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేశారు. ఆటో చోదకుడైన రమేష్‌బాబుకు ఇద్దరు సంతానం కాగా.. పెద్దకుమార్తె నిహారిక ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. చిన్న కుమార్తె లలితశ్రీ బీఫార్మసీ చదువుతోంది. కుమార్తె మృతితో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు.

# రైతన్నకు మరో పరీక్ష..!





**బాపట్ల:( పెన్ పవర్)** బాపట్ల జిల్లా బాపట్ల పట్టణ పరిసర ప్రాంతాల్లో ఈ ఏడాది ఎండలు గత కొన్ని సంవత్సరాలతో పోలిస్తే తీవ్రంగా నమోదవుతున్నాయి. సాధారణంగా ఈ సమయానికి సాగునీటి కాలువలు నీటితో కళకళలాడుతూ ఉండగా, రైతులు వరి నార్లు పోసి నాట్లకు సిద్ధమయ్యేవారు. అయితే ఈసారి ప్రధాన కాలువలు, బండకాలువలు పూర్తిగా ఎండిపోవడంతో వ్యవసాయ భూములు బీడుగా మారాయి. ఇప్పటికే నార్లు పోసిన రైతులు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండుతున్న ఎండల కారణంగా నారుమడులు ఎండిపోతుండగా, భూమిలోని తేమ పూర్తిగా ఆవిరైపోతోంది. నీరు లేక నేలలు పగుళ్లు తీస్తుండటంతో రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా వృథా అవుతాయేమోనన్న ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా కాలువల్లో నీటిని విడుదల చేయకపోవడంపై రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాగునీటి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువలకు నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. సాగునీటిని అత్యవసరంగా విడుదల చేయకపోతే ఖరీఫ్ సాగు తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, బాపట్ల రైతాంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొనే పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఎండిపోయిన కాలువలు కాదు.ప్రవహించే నీరే రైతన్నకు కావాలి!"

# రాయనపాడు అమృత్ స్టేషన్‌తో సెల్ఫీ తీసి బహుమతులు గెలుచుకోండి

## దక్షిణ తీర రైల్వే 'సెల్ఫీ విత్ స్టేషన్' పోటీ ప్రారంభం




**విజయవాడ, పెన్ పవర్ జూలై 14 :** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునీకీకరించిన రాయనపాడు రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణ తీర రైల్వే విజయవాడ డివిజన్ #SelfieWithStation పేరుతో ప్రత్యేక సోషల్ మీడియా పోటీని ప్రారంభించింది. ఈ పోటీలో పాల్గొనదలచిన ప్రయాణికులు, ప్రజలు నూతనంగా అభివృద్ధి చేసిన రాయనపాడు అమృత్ స్టేషన్‌ను నేపథ్యంగా ఉంచుకుని సెల్ఫీ తీసుకుని, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లేదా ఎక్స్ (ట్విటర్)లో విజయవాడ డివిజన్ అధికారిక సోషల్ మీడియా ఖాతాలను ట్యాగ్ చేస్తూ పోస్టు చేయాలి. అలాగే తమ ఎంట్రీలను welfarebza@gmail.com ఈ-మెయిల్‌కు కూడా పంపవచ్చు.

ఉత్తమ సెల్ఫీలను ఎంపిక చేసి విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. పోటీలో పాల్గొనేందుకు జూలై 16 చివరి తేదీ కాగా, విజేతలకు జూలై 17న రాయనపాడు అమృత్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం చేయనున్నారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ అదనపు రైల్వే మేనేజర్ (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) పీ. ఈ. ఎడ్విన్ మాట్లాడుతూ, రాయనపాడు రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆధునీకీకరణను ప్రజలకు చేరవేయడంతో పాటు భారతీయ రైల్వేల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడమే ఈ పోటీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. విజయవాడ జంక్షన్‌కు సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయనపాడు రైల్వే స్టేషన్‌ను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద సుమారు రూ.35 కోట్ల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేలా మౌలిక వసతులు కల్పించడంతో పాటు, ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా స్థానిక కళారూపాల స్ఫూర్తితో స్టేషన్ భవనానికి ఆకర్షణీయమైన నిర్మాణ శైలిని రూపొందించారు.

# ముద్రగడ పద్మనాభం మృతి పట్ల మాజీ మంత్రి విడదల రజని ప్రగాఢ సంతాపం





**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 14:** చిలకలూరిపేట : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మరణం పట్ల మాజీ మంత్రి విడదల రజిని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. కాపు సమాజం కోసం ఆయన సాగించిన ఉద్యమం, ప్రజా సమస్యలపై చూపిన అంకితభావం ఎన్నటికీ గుర్తుండిపోతాయని తెలిపారు.ముద్రగడ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ క్లిష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మాజీ మంత్రి విడదల రజిని తెలియజేశారు.ం

# ఓటర్ల సమగ్ర సర్వే గడువు పెంపు

### -మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు



**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 14:** భారత ఎన్నికల సంఘం ఓటర్ల సమగ్ర సర్వే గడువును మరో 10 రోజులు, అనగా ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినట్లు చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ పరిధిలో అనివార్య కారణాల వల్ల ఇంకా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు తమ ఫారాలను పూర్తి చేసి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ కు అందజేయడం ద్వారా, వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి మ్యాపింగ్ చేయడానికి వీలుంటుందని ఆయన వివరించారు. ఫారాలు నింపడంలో ఏవైనా సందేహాలు ఉంటే, ఆ ఫారంలోనే ముద్రించి ఉన్న బీఎల్‌ఓ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చని, వారు తగిన సహాయం చేస్తారని సూచించారు. ఇంకా ఎవరైనా ఫారాలు సమర్పించని వారు వెంటనే ఈ అదనపు గడువును ఉపయోగించుకుని తమ ఓటు హక్కును భద్రపరుచుకోవాలని కమిషనర్ శ్రీహరి బాబు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# కారంచేడు ఉద్యమ పరిరక్షకుడు కోటి జేమ్స్‌కు నివాళి

## చీరాలలో స్మారక కార్యక్రమం నిర్వహించిన దళిత నాయకులు



**చీరాల, పెన్ పవర్, జూలై 14:** కారంచేడు మారణకాండ అనంతరం బాధితులకు అండగా నిలిచి దళిత ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ నాయకుడు కోటి జేమ్స్‌కు చీరాల శాంతినగర్ బ్రదరన్ చర్చి వద్ద నిర్వహించిన స్మారక కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్ర మాట్లాడుతూ, 1985 జూలై 17న కారంచేడు మాదిగలపై జరిగిన మారణకాండ అనంతరం బాధితులకు అండగా నిలిచి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ప్రముఖ నాయకుల్లో కోటి జేమ్స్ ఒకరని పేర్కొన్నారు. కత్తి పద్మారావుతో కలిసి చీరాల పరిసర ప్రాంతాల మాలపేటలను ఏకం చేసి, కారంచేడు బాధితులకు సహాయ సహకారాలు అందించడంతో పాటు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. బాధితుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాలను అగ్రకుల దాడుల నుంచి రక్షించడంలో కోటి జేమ్స్ విశేషంగా కృషి చేశారని, విజయనగర్ కాలనీ ఏర్పాటు, బాధితులకు ఉద్యోగాలు కల్పించడం, కారంచేడు కేసులో న్యాయపోరాటాన్ని కొనసాగించడంలో ఆయన వ్యూహాలు ఎంతో ప్రభావవంతంగా నిలిచాయని నీలం నాగేంద్ర తెలిపారు. ఉద్యమాన్ని బలహీనపర్చేందుకు జరిగిన రాజకీయ ప్రయత్నాలను కత్తి పద్మారావుతో కలిసి సమర్థంగా తిప్పికొట్టారని కొనియాడారు. ఉద్యమ జీవితంలో పోరాట పటిమతో గుర్తింపు పొందిన కోటి జేమ్స్ అనంతర కాలంలో పాస్టర్‌గా సేవలందించినప్పటికీ, దళిత ఉద్యమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్, దళిత మహిళా విభాగం అధ్యక్షురాలు బి.ఎం. లీలాకుమారి, దళిత విప్లవ సేన కన్వీనర్ క్రాంతి, దుడ్డు భాస్కరరావు, లక్ష్మీ నరసయ్య, మాల మహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకటరావు, హైకోర్టు న్యాయవాది సురేష్, కంతేరు సాంబయ్య, దళిత మహాసభ అధ్యక్షుడు జూలియన్, దారా అంజయ్య, కాకుమాను రవి తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కమీషనర్ కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ సభ్యులు శుభాకాంక్షలు.



**గుంటూరు, పెన్ పవర్, జులై, 14 :** గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కు అదనపు కమీషనర్ గా నూతనంగా విధుల్లో చేరిన ఐ. కిషోర్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఆయన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు వారీ దృష్టికి తీసుకొని వెళ్ళగా, స్పందించిన అదనపు కమిషనర్ తన పరిధిలో లో ఉన్న ప్రతి ఒక్క ఉద్యోగి సమస్యను పరిష్కరించుటకు కృషి చేయుట జరుగుతుందని ఉద్యోగ సంఘ నాయకులకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాష మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న సంఘాని గుర్తింపు ఇవ్వాలని మిడియా మిత్రులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు ముజిబుర్ రెహమాన్, జిల్లా ఉపాధ్యక్షులు రాజు, సహాధ్యక్షులు బి. శ్రీనివాసరావు, నగర శాఖ సహ అధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రవి, ఖజావలి, అన్వర్ బాషా, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు భరత్ కుమార్, కార్యదర్శి హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

# కాకుమాను వెంకట్‌కు రాష్ట్రస్థాయి పదవి



**చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 14:** పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాకుమాను వెంకట్ 'కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్' (వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ) రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన అనంతరం మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు, ఈ సందర్భంగా కాకుమాను వెంకట్ ని పుల్లారావు దుస్సాలువతో సత్కరించి అభినందించారు.

# "జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్" రాష్ట్ర చైర్మన్‌గా డాక్టర్ "ధూళిపాళ్ల భరత్ కుమార్" ఏకగ్రీవ ఎన్నిక



**పిడుగురాళ్ల, పెన్ పవర్ జూలై 14:** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్వైవార్షిక ఎన్నికలు – 2026లో జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్ రాష్ట్ర చైర్మన్ (2026--2028) పదవికి పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ వైద్యులు ధూళిపాళ్ళ భరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాలను ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ చైర్మన్ డాక్టర్ జి.ఎస్.మూర్తి అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ ఐఎంఏ పిడుగురాళ్ళ శాఖ అధ్యక్షులుగా, ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా, ఐఎంఏ సీజీపీ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్స్ ఇన్ డయాబెటాలజీ (సీసీడీ --2025--26) కన్వీనర్‌గా, ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ ఆన్ యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏ ఎం ఆర్ ) ఇనిషియేటివ్ కమిటీ కన్వీనర్‌గా, అలాగే పల్నాడు జిల్లా జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ధూళిపాళ్ళ భరత్ కుమార్ నవంబర్ 22న అమలాపురంలో జరగనున్న ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వార్షిక మహాసభలో జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్ రాష్ట్ర చైర్మన్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఐఎంఏ రాష్ట్ర నాయకత్వానికి, ఎన్నికల కమిషన్‌కు, అలాగే మాజీ రాష్ట్ర అధ్యక్షుల వేదికకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జూనియర్ వైద్యులే వైద్య వృత్తి భవిష్యత్తు అని పేర్కొంటూ, రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి, యువ వైద్యుల విద్యా, వృత్తి, నాయకత్వ వికాసానికి సమర్థ వంతమైన వేదికగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. తన పదవీకాలంలో చేపట్టనున్న ముఖ్య కార్యక్రమాలను ఈ సందర్భంగా ఆయన మీడియాకు వివరించారు. 1) రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలు, ఐఎంఏ స్థానిక శాఖల్లో జేడీఎన్ యూనిట్ల ఏర్పాటు, బలోపేతం. 2) జూనియర్ వైద్యుల్లో ఐఎంఏ సభ్యత్వం, జేడీఎన్ సభ్యత్వం విస్తరణ. 3) కెరీర్ గైడెన్స్, నాయకత్వ శిక్షణ, శాస్త్రీయ సదస్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ. 4) మెడికో-లీగల్ అవగాహన, పరిశోధన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వైద్య నైతిక విలువలపై శిక్షణ. 5) జూనియర్ వైద్యులు ఎదుర్కొంటున్న ఆసుపత్రి భద్రత, వైద్యులపై హింస, మానసిక ఒత్తిడి, ఉద్యోగ, వృత్తి అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ. 6) రాష్ట్ర వ్యాప్తంగా యువ వైద్యుల మధ్య సమన్వయం, మెంటార్‌షిప్, డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాల ప్రోత్సాహం అని తెలిపారు. తాను బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాష్ట్రంలోని జూనియర్ వైద్యుల సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించి, వాటి ఆధారంగా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఐఎంఏ రాష్ట్ర నాయకత్వం, సీనియర్ వైద్యులు, వైద్య కళాశాలల అధ్యాపకులు, రెసిడెంట్ డాక్టర్లు, యువ వైద్యుల సహకారంతో జూనియర్ డాక్టర్స్ నెట్‌వర్క్‌ను రాష్ట్రంలో ఆదర్శవంతమైన వేదికగా తీర్చిదిద్ది, భావి ఐఎంఏ నాయకత్వాన్ని తయారు చేసే శక్తివంతమైన సంస్థగా అభివృద్ధి చేస్తానని డాక్టర్ ధూళిపాళ్ల భరత్ కుమార్ తమ విశ్వాసం వ్యక్తం చేశారు.

# 200 కిలోల గంజాయి రవాణా కేసు..

## సత్తెనపల్లికి చెందిన ఇద్దరి అరెస్ట్



**సత్తెనపల్లి, పెన్ పవర్ జూలై 14:** అనకాపల్లి జిల్లాలో వెలుగుచూసిన గంజాయి అక్రమ రవాణా కేసులో సత్తెనపల్లికి చెందిన ఇద్దరు యువకులను పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. వాహనాల తనిఖీల సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న కారును ఆపేందుకు పోలీసులు ప్రయత్నించగా, అందులో ఉన్న వ్యక్తులు వాహనాన్ని అక్కడే వదిలి పరారైనట్లు సమాచారం. తనిఖీలు నిర్వహించిన పోలీసులు కారులో సుమారు 200 కిలోల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చేపట్టిన దర్యాప్తులో ఈ అక్రమ రవాణాలో సత్తెనపల్లికి చెందిన ఇద్దరు యువకుల ప్రమేయం ఉన్నట్లు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించి మరికొంత మంది పాత్రపై కూడా పోలీసులు విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం.

# కాకుమాను వెంకట్‌ను సత్కరించిన ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



**చిలకలూరిపేట, పెన్ పవర్, జూలై 14:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, జనసేన పార్టీ నాయకులు కాకుమాను వెంకట్ ఇటీవల కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులైన సందర్భంగా, ఆయన మర్యాదపూర్వకంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కాకుమాను వెంకట్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కొత్త బాధ్యతల్లో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి, జనసేన పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ హిదాయతుల్లా, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ మునీర్ హసన్, పార్టీ నాయకులు కోట సాంబ, గోలి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.ం

# క్రేన్ డ్రైవర్ నిర్లక్ష్యం..! విద్యార్థిని దుర్మరణం

**సత్తెనపల్లి, పెన్ పవర్ జూలై 14:** పేరేచర్ల – కొండమోడు రహదారి విస్తరణ పనుల్లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా సత్తెనపల్లి రూరల్ పరిధిలోని నలంద కాలేజీ సమీపంలో రోడ్డుపై వెళ్తున్న ఓ విద్యార్థినిని.. గత రాత్రి రోడ్డు పనుల నిమిత్తం వచ్చిన క్రేన్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలికను స్థానికులు వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె పరిస్థితి విషమించి కన్నుమూసింది. రహదారి పనులు జరుగుతున్న సమయంలో క్రేన్ డ్రైవర్ కనీస జాగ్రత్తలు తీసుకోలేదని, పక్కనే వెళ్తున్న బాలికను గమనించకుండా అజాగ్రత్తగా నడపడం వల్లే ఈ ఘోరం జరిగిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రహదారి పనుల వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంపై ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం

**అమరావతి, పెన్ పవర్ జూలై 14:** సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో మంత్రి నారాయణ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో సింగపూర్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ ఫ్రాన్సిస్ చాంగ్,సింగపూర్ కోఆపరేషన్ ఎంటర్ప్రైజ్ ప్రతినిధులు పాల్గొన్నారు. అమరావతి నిర్మాణంలో వివిధ రంగాల్లో సహకారం అందించేందుకు సింగపూర్ ప్రతినిధులు ముందుకొచ్చారు. వివిధ ప్రాజెక్టుల నిర్మాణంలో సింగపూర్ అనుభవాలు, సాంకేతిక పరిజ్ఞానం,శిక్షణతో పాటు సలహాలు,సూచనలు సింగపూర్ ప్రభుత్వం అందించనుంది. ప్రపంచ స్థాయి రాజధానిగా నిర్మాణం చేయడానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని సింగపూర్ ప్రతినిధులు వెల్లడించారు.



# త్వరలో జరగబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఇ.యస్.ఐ ఆసుపత్రి సమస్యలు, అవసరాలపై చర్చిస్తా : ఎంపీ కేశినేని చిన్ని

### ఇ.యస్.ఐ ఆసుపత్రి ని పరిశీలించిన ఎంపీ చిన్ని

### త్వరలో అత్యాధునిక హంగులతో మరింతగా ఇ.యస్.ఐ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని హామీ



**విజయవాడ తూర్పు, పెన్ పవర్ జూలై 14:** విజయవాడ తూర్పు నియోజకవర్గం లోని గుణదల ప్రాంతంలో ఉన్న ఇ.యస్.ఐ ఆసుపత్రిని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని పరిశీలించారు. ఆసుపత్రిలో అందించే వైద్య సేవలు ఉన్న సౌకర్యాలు మరియు సదుపాయాలపై ఎంపీ చిన్ని ఆరా తీశారు. నేరుగా పేషెంట్స్ వార్డులో ఉన్న రోగుల వద్దకు వెళ్లి అక్కడ వారికి అందుతున్న వైద్య సేవలపై మాట్లాడారు ప్రతి వార్డుకు వెళ్లి ఆసుపత్రి మొత్తాన్ని పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది కావలసిన అవసరాలు ఉన్నటువంటి సమస్యలు ను సైతం అడిగి తెలుసుకొని పలు సలహాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడలో ఇ.యస్.ఐ డిపార్ట్మెంట్ హాస్పిటల్ సుమారుగా 1968 లో ప్రారంభించారు సుమారుగా 3 లక్షల కార్డు హోల్డర్స్ ఇక్కడ సేవలను వినియోగించుకుంటున్నారని కొత్తగా మొన్నటి వరకు బేస్ శాలరీ 21 వేల వరకే ఈఎస్ఐ కార్డ్ హోల్డర్ల కింద ఎలిజిబిలిటీ ఉండేదని కేంద్ర ప్రభుత్వం 42 వేల వరకు తీసుకు వెళ్లడం జరిగిందని అన్నారు ఈరోజు ఉన్న కార్డు హోల్డర్ల కన్నా సుమారు రెండు నుంచి మూడు రెట్లు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు ఇటువంటి ప్రతిష్టాత్మక సంస్థని ఈరోజు పరిశీలించడం జరిగిందని ఇక్కడ సిబ్బందికి ఎలాంటి అవసరాలు ఉన్నాయని వాటి మీద దృష్టి పెట్టి రేపు 20వ తారీకు నుంచి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో ఈ అంశాలన్నిటినీ ప్రస్తావిస్తానని తెలియజేశారు సమస్యలు ఏమున్నా మంత్రులు మరియు సెక్రటరీల దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. చాలా చక్కగా శుభ్రంగా ఆసుపత్రిని మెయింటైన్ చేస్తున్నారని ఇక్కడ సేవలు అందరి చోట 21 హాస్పిటల్ కి రిఫరల్ కూడా చేస్తున్నారని అన్నారు మూడు లక్షల కార్డు హోల్డర్లు ఉన్న ఇ.యస్.ఐ కార్పొరేషన్ కి ఎక్కడైనా కూడా సుమారు 300బెడెడ్ ఆసుపత్రి ఉండాలని మొన్ననే 155 బెడెడ్ హాస్పిటల్ శాంక్షన్ చేయడం జరిగిందని దీన్ని 300 బెడెడ్ హాస్పిటల్ కింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ విధానంలో తీసుకువెళ్లాలని అన్నారు ఇన్ని కార్డులు ఉన్నప్పుడు దేశంలో ఎక్కడైనా సరే మెడికల్ కాలేజీ కూడా అటాచ్ అయి ఉంటుందని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో విజయవాడ నగరం నడిబొడ్డున ఒక సూపర్ స్పెషాలిటీ తో అన్ని డిపార్ట్మెంట్లు రావాలని కోరారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గనుక పాటిస్తే సుమారు తొమ్మిది లక్షల మంది కార్డు పెరిగే పరిస్థితి ఉందని వీటన్నిటిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళతారని ఆసుపత్రికి మరిన్ని హంగులు వచ్చే విధంగా కృషిచేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు

కేంద్ర ప్రభుత్వం దృష్టికి 20వ తారీకు జరిగే పార్లమెంటు సమావేశాలు సమయంలో తీసుకువెళతానని హాస్పిటల్ ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ కావలసిన అవసరం కూడా ఉందని అన్నారు ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయాలన్నిటిపై చర్చించి వచ్చే పార్లమెంటు సమావేశాలలో శాంక్షన్ అయ్యే విధంగా కృషి చేస్తారని ఇక్కడ ఉన్న పోస్టుల కొరత వాటిని భర్తీ చేసే విధానంపై కూడా చర్చించి భర్తీ చేసేలా ప్రయత్నిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.జ్యోతి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ గాంధీ ఆర్.ఎం.ఓ డాక్టర్ జయశ్రీ, సీనియర్ డాక్టర్ రవికుమార్, మరియు ఇతర వైద్యులు,నర్సింగ్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తితో మొక్కులు చెల్లించి వస్తుంటే ప్రమాదాల బారిన పడుతున్న భక్తులు



**గుంటూరు, పెన్ పవర్, జులై, 14 :** గుంటూరు జిల్లా మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఎగువ సన్నిధిపై ఉన్న గండాలయ్య స్వామి వారికి మొక్కులు ప్రతి అమావాస్యకి చెల్లిస్తారు..ప్రతి అమావాస్యకి ఘాట్ రోడ్డు ద్వారా భక్తులు ఘాట్ రోడ్డు ప్రయాణాల్లో పడిపోతున్నారు ప్రమాదవశాత్తు ఈరోజు అమావాస్య కావడంతో భక్తులు మొక్కులు చెల్లించుకోవటానికి కొండపై నుండి కిందకి వస్తున్న సమయంలో ఘాట్ రోడ్డు ప్రక్కన ఉన్న లోయలో రెండు ద్విచక్ర వాహనదారులు లోయలో పడిపోగా అక్కడే ఉన్న కొంతమంది భక్తులు వారిని పైకి తీసుకొచ్చి హాస్పటల్కి తీసుకెళ్తూ జరిగింది. సంబంధిత అధికారులు ఘాట్రోడ్ ఇరుపక్కల ఫెన్సింగ్ వేస్తే ప్రమాదాలు మరియు ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చు అని ప్రజలు తెలియజేస్తున్నారు..

# వ్యూహం మార్చుకుంటున్న వైసీపీ? ఐ ప్యాక్ స్థానంలో కపిల్ సాహు

**విజయవాడ, జూలై 14 పెన్ పవర్:**
2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు. ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న 'ఐ-ప్యాక్'ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ సన్నాహాలు మొదలుపెట్టినట్లేనని అంటున్నారు రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది.ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు.

రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్ కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## జొన్నగిరి గోల్డ్ మైన్స్ విస్తరణ..

**కర్నూలు, జూలై 14 పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక మరియు గనుల రంగాన్ని బలోపేతం చేసే దిశగా ఒక కీలక నిర్ణయం తీసుకుందికర్నూలు జిల్లాలోని ప్రసిద్ధ 'జొన్నగిరి గోల్డ్ మైన్స్'బంగారు గనులు) ప్రాజెక్టు విస్తరణకు ప్రభుత్వం భారీగా భూములను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టు కోసం అదనంగా మరో 998 ఎకరాల భూమిని సేకరించేందుకు ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది. ఈ భూసేకరణలో భాగంగా ఏపీ దేవాదాయ శాఖకు చెందిన భూములను కూడా వినియోగించుకోనున్నారు.దేవాదాయ శాఖ పరిధిలోని సుమారు 40 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన ఈ గోల్డ్ మైన్స్ ప్రాజెక్ట్ కోసం ఉపయోగించుకునేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన లీజు నిబంధనలు మరియు ప్రక్రియను పూర్తి చేస్తూ ఏపీ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను విడుదల చేసింది. ఈ గోల్డ్ మైన్స్ ప్రాజెక్టు విస్తరణ ద్వారా రాయల్టీ మరియు పన్నుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరనుంది.అంతేకాకుండా, ఈ మైనింగ్ పనులు పూర్తిస్థాయిలో ఊపందుకుంటే కర్నూలు జిల్లా పరిసర ప్రాంతాల్లోని వందలాది మంది స్థానిక యువతకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధికి కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడనుంది. బంగారు గనుల తవ్వకం మరియు ప్రాజెక్ట్ పనులను మరింత వేగవంతం చేయాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, ప్రాజెక్టు విస్తరణకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో జొన్నగిరి గోల్డ్ మైన్స్ పనులు మరింత వేగంగా ముందుకు సాగనున్నాయి.

## మాజీ మంత్రి ఓటు గల్లంతు

**గుంటూరు, జూలై 14 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ మాజీ మంత్రి ఓటే గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణకుమారి పేరు గుంటూరు నగర ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో ఆమె అధికారులను ఆశ్రయించారు. ఒక మాజీ మంత్రి ఓటే లేకపోతే సామాన్య ఓటర్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో అరుణకుమారి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఓటును పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ శనక్కాయల అరుణకుమారి 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండో మంత్రివర్గంలో ఆమెకు మంత్రి పదవి దక్కింది.ఇదిలా ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. ఇంటింటి సర్వే, డిజిటలైజేషన్ ప్రక్రియకు జూలై 14 చివరి గడువుగా నిర్ణయించారు. మరణించినవారు, వేరే ప్రాంతాలకు వెళ్లినవారు, డూప్లికేట్ ఓట్లను తొలగించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ ప్రక్రియ లక్ష్యం.చివరి రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో అధికారులు సవరణ పనుల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు తమ పేర్లు జాబితాలో ఉన్నాయో లేదో తెలుసుకునేందుకు ప్రజలు హెల్ప్ సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో మాజీ మంత్రి ఓటు గల్లంతు కావడం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.

## మార్చిలోనే పోలవరం ప్రారంభం

**ఏలూరు, జూలై 14 పెన్ పవర్:** పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమాచారం వెల్లడించారు. ప్రస్తుతం 89 శాతం మేర పనులు జరిగాయని, గోదావరి పుష్కరాలు కంటే ముందుగానే నిర్మాణం పూర్తి చేస్తామని ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా ప్రాజెక్టు పూర్తవుతుందని, ఆ తర్వాత జాతికి అంకితం చేస్తామని సీఎం పేర్కొన్నారు. గోదావరి జిల్లాల పర్యటన సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజి వద్ద జరిగిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా సర్ ఆర్దర్ కాటన్ బ్యారేజీ పునరుద్ధరణ, పోలవరం ప్రాజెక్టుపై ముఖ్యమైన సమాచారాన్ని సీఎం పంచుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలవరం పనులు 89 శాతం పూర్తయ్యాయని సీఎం చంద్రబాబు వివరించారు. రెండేళ్లలోనే పనులు పరుగులు పెట్టించామని వ్యాఖ్యానించారు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టును 72 శాతం పూర్తి చేశామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే చేసి చేతులెత్తేసిందని విమర్శించారు. 2019లో టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికి పోలవరం పూర్తి చేసేవారమని సీఎం వ్యాఖ్యానించారు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేసి వచ్చే మార్చిలో ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం హామీ ఇచ్చారుఇక ధవళేశ్వరం పర్యటన తర్వాత సీఎం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. ముందుగా హెలికాప్టర్ నుంచి గోదావరి ప్రవాహం, ఎగువ దిగువ కాఫర్ డ్యాం పనులను చూశారు. అనంతరం ప్రాజెక్టులోని ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం గ్యాప్ 1, గ్యాప్ 2 నిర్మాణాలను విద్యుత్ ఉత్పత్తి కేంద్రం పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసేలా సిబ్బంది పనిచేయాలని పిలుపునిచ్చారు. కాగా, కూటమి ప్రధాన ఎన్నికల హామీ అయిన పోలవరం ప్రాజెక్టును గోదావరి పుష్కరాలు కంటే ముందుగానే పూర్తి చేస్తామనే పట్టుదల ప్రభుత్వంలో కనిపిస్తోందని వ్యాఖ్యానిస్తున్నారు. గత రెండేళ్లలో సుమారు 24 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టులను చేపడుతున్న ప్రభుత్వం పోలవరం పూర్తికి అధిక ప్రాధాన్యమిస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం స్పిల్ వేతోపాటు ఈసీఎఫ్ఆర్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు పూర్తయ్యాయని చెబుతున్నారు. ఇంకా జల విద్యుత్ కేంద్రం నిర్మాణాలు మాత్రమే పెండింగులో ఉన్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం పూర్తయిన పనులతో కాలువలకు నీరు విడుదల చేసే అవకాశాలు ఉన్నా ప్రాజెక్టును పూర్తిస్థాయిలో సిద్ధం చేశాకే ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే ఖరీఫ్ నాటికి పోలవరం అందుబాటులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్యానిస్తున్నారు.

## జనసేన విస్తరణకు పక్కా ప్లాన్

## బూత్ కమిటీలతో రెడీ అవుతున్న కేడర్

**కాకినాడ, జూలై 14 పెన్ పవర్:** జనసేన పార్టీని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలనే వ్యూహానికి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పదును పెడుతున్నారు. ఇందులో భాగంగా పార్టీని పోలింగు బూతు స్థాయిలో బలపేతం చేయాలనే నిర్ణయానికి వచ్చారని అంటున్నారు. 2014లో పార్టీ ప్రారంభించిన నుంచి జనసేనాని సెంట్రిక్ గానే పార్టీ కార్యకలాపాలు నడిచాయి. మధ్యలో కొందరు కార్యకర్తలు పార్టీలో చేరిన క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణపై ఇప్పటివరకు ఫోకస్ చేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీకి ఆదరణ ఉన్నప్పటికీ పోలింగు బూతు స్థాయిలో ఓటర్లను సమన్వయం చేసే కేడర్ లేక జనసేన బలం కొంతవరకే పరిమితం అన్న అంచనాలు ఏర్పడ్డాయి. దీంతో పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరికొద్ది రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జనసేన పార్టీకి పోలింగు బూతు లెవల్ లో కమిటీలు వేయాలని పవన్ తాజాగా నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన ప్రభుత్వంలో నామినేటెడ్ పదవుల్లో వాటా పొందుతోంది. స్థానిక ఎన్నికల్లో కూడా జనసేనకు ప్రాతినిధ్యం పెరగాలని, క్షేత్రస్థాయి కార్యకర్తలకు స్థానికంగా గౌరవం దక్కాలంటే స్థానిక ఎన్నికల్లో గెలవడం అత్యావసరమని జనసేనాని భావిస్తున్నారని అంటున్నారు. దీంతో ఇటీవల పార్టీలో చేరికల కమిటీని నియమించడంతోపాటు పార్టీలో తొలి నుంచి కష్టపడిన కార్యకర్తలను గుర్తించేందుకు మరో కమిటీని నియమించారు. ఈ విధంగా పార్టీని బలోపేతం చేయడానికి పవన్ దశలవారీగా చర్యలు తీసుకుంటుండటం రాజకీయంగా చర్చనీయాంశం అవుతోంది.

# టీడీపీలో భారీ మార్పులు

**విజయవాడ, జూలై 14 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో అధికార కూటమి పరిపాలనలో దూసుకుపోతున్న తరుణంలో, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పార్టీ అంతర్గత బలోపేతంపై అత్యంత కీలకమైన వ్యూహాత్మక కసరత్తును ప్రారంభించారు. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేసేందుకు ఒక భారీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందులో భాగంగా చాలా మంది సీనియర్లను, యాక్టివ్‌గా లేని నాయకులను పక్కన పెట్టేసి, కొత్త ముఖాలకు, యువ నాయకత్వానికి పెద్దపీట వేయాలని టీడీపీ అధిష్టానం డిసైడ్ అయినట్లు తెలుస్తోంది.తెలుగుదేశం పార్టీకి సొంత ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాలపై టీడీపీ అధిష్టానం ఇప్పుడు ప్రత్యేక దృష్టి సారించింది. గత ఎన్నికల్లో కొన్ని సమీకరణాల వల్ల వెనుకబడిన ప్రాంతాలు లేదా ఇన్‌ఛార్జ్‌లు సరిగ్గా పని చేయని చోట్ల గ్రౌండ్ లెవెల్ రిపోర్ట్ తెప్పించుకుంటున్నారు. కేవలం పేరుకే ఇన్‌ఛార్జ్‌లుగా ఉంటూ, క్యాడర్‌ను పట్టించుకోని వారిని మార్చేయాలని చంద్రబాబు గట్టిగా ఉన్నారట. అక్కడ సమర్థులైన, ప్రజల్లో నిరంతరం ఉండే కొత్త నాయకులను ఎంపిక చేసే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. ప్రారంభించిన సీఎం చంద్రబాబుఇక ఈ సమీక్షల్లో అత్యంత ఆసక్తికరమైన అంశం ఏంటంటే.. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపైనా టీడీపీ అంతర్గతంగా సమీక్షలు నిర్వహిస్తోంది. కూటమి ధర్మం ప్రకారం ఆయా స్థానాలు మిత్రపక్షాలకే ఉన్నప్పటికీ, అక్కడ టీడీపీ ఓటు బ్యాంక్ చెల్లాచెదురు కాకుండా చూసుకోవడం, క్యాడర్‌ను యాక్టివ్‌గా ఉంచడం అత్యవసరం అని భావిస్తున్నారు. భవిష్యత్తు రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, మిత్రపక్షాల స్థానాల్లో కూడా టీడీపీ బలాన్ని తగ్గకుండా చూసుకునేందుకు అంతర్గత సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.మరోవైపు, గత ఎన్నికల్లో వైసీపీ గెలుచుకున్న ఆ 11 నియోజకవర్గాలపై టీడీపీ టాప్ ప్రయారిటీ పెట్టింది. ఆ 11 స్థానాల్లో వైసీపీని పూర్తిగా ఖాళీ చేయడమే లక్ష్యంగా కసరత్తు జరుగుతోంది. అక్కడ పార్టీ ఎందుకు ఓడిపోయింది? ఎక్కడ లోపాలు జరిగాయి? అనే విషయాలపై ప్రత్యేక నివేదికలు తెప్పించుకున్నారు. ఆ నియోజకవర్గాల్లో ప్రస్తుత ఇన్‌ఛార్జ్‌ల పనితీరును బేరీజు వేస్తున్నారు. ఒకవేళ వారి వల్ల పార్టీ పుంజుకునే అవకాశం లేదని తేలితే, క్షణం కూడా ఆలోచించకుండా వారిని పక్కన పెట్టి.. ఆర్థికంగా, అంగబలం పరంగా, ప్రజల్లో క్రేజ్ ఉన్న సరికొత్త సమర్థ నాయకులను రంగంలోకి దించేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.ఇక అన్నింటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈసారి సమీక్షల్లో కేవలం "పనితీరు" మాత్రమే ఏకైక ప్రామాణికం అని చంద్రబాబు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎంతటి సీనియర్ నాయకుడైనా, గతంలో ఎంత పెద్ద పదవి అనుభవించినా సరే.. ఇప్పుడు క్షేత్రస్థాయిలో యాక్టివ్‌గా లేకపోతే, సమన్వయ కమిటీలు సరిగ్గా నడపకపోతే వారిని తప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. చాలా మంది పాత తరం నేతలను పక్కన పెట్టేసి, కొత్త వారికి, యువతకు ఛాన్స్ ఇవ్వాలనే గట్టి ఆలోచనలో అధిష్టానం ఉంది.




# రావణ్ విషయంలో నేతల యూ టర్న్

**విజయవాడ, జూలై 14 పెన్ పవర్:**
ఏపీలో ఆసక్తి రేకెత్తించిన జోసెఫ్ రావణ్ అలియాస్ ప్రశ్న రావణ్ వ్యవహారంపై కొత్త కొత్త విషయాలు బయటకు వస్తున్నాయి. జనసేన అదినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అసభ్య పదజాలాన్ని ప్రయోగించిన కేసులో అరెస్టు అయిన రావణ్ కు న్యాయ సహాయం చేసిన ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్... తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర అంశాలను వెల్లడించారు. ప్రశ్న రావణ్ తో తనకు అంతగా సంబంధాలేమీ లేవని చెప్పిన శ్రావణ్... రావణ్ కు అతడి కుటుంబం నుంచి కూడా పెద్దగా మద్దతు లేదని సంచలన వ్యాఖ్య చేశారు. రావణ్ వ్యవహారంలో విపక్ష వైసీపీ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని కూడా శ్రావణ్ ఆరోపించారు.ప్రశ్న రావణ్ తో తనకు పెద్దగా స్నేహమే లేదని శ్రావణ్ తెలిపారు. ఆకివీడు వ్యవహారంలోనే తనకు రావణ్ తో పరిచయం అయ్యిందని, ఆ తర్వాత తన ఇంటర్వ్యూ కోసం రావణ్ తనను సంప్రదించారని తెలిపారు. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా కేవలం ఒకటి రెండు సార్లు మాత్రమే తాను రావణ్ తో ఫోన్ లో మాట్లాడానని ఆయన తెలిపారు. అంతకుమించి రావణ్ తో తనకు ప్రత్యక్ష సంబంధాలేమీ లేవని కూడా ఆయన పేర్కొనడం గమనార్హం. ఇక ఓ బాధ్యత కలిగిన సామాజిక వేత్తగా, న్యాయవాదిగా మాత్రమే తాను రావణ్ కేసులను వాదించానని, అంతకుమించి రావణ్ తో తనకు మైత్రి లేదని ఆయన తేల్చేశారు.ఇక రావణ్ ఓ రేంజిలో ఎలివేట్ కావడానికి దారి తీసిన ఏలూరు బహిరంగ సభలో అంతా తన ప్రమేయం లేకుండానే జరిగిపోయిందని శ్రావణ్ పేర్కొన్నారు. ఆ సభలో వేదిక మీదకు వచ్చేవారిలో రావణ్ పేరే లేదని ఆయన అన్నారు. ఆహ్వానితుల జాబితాలో పేరు లేకున్నా.. సభ నిర్వాహకుడిగా ఉన్న తన అనుమతి లేకుండానే రావణ్ వేదిక మీదకు వచ్చారని, అంతేకాకుండా తనకంటే ముందుగానే తన అనుమతి లేకుండా రావణ్ మైకందుకుని మరీ ప్రసంగించారని ఆయన ఆరోపించారు. అయితే వేడిపై శ్రవణ్ అన్న రమ్మంటేనే వచ్చానని రావణ్ మాట్లాడడం గమనార్హం. రావణ్ చేసిన ఘాటు వ్యాఖ్యలతో తనకు ఎలాంటి సంబంధం లేదని కూడా ఆయన తేల్చేశారు. తాను నిర్వహించిన సభలో తన అనుమతి లేకుండా మాట్లాడిన రావణ్ అరెస్టు అయ్యారని ఆయన పేర్కొన్నారు. ఈ మాటలు చూస్తుంటే జడ శ్రవణ్ ఈ కేసు నుండి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇక రావణ్ కు వైసీపీ మద్దతు పలుకుతున్న వైనంపైనా శ్రావణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అదికార కూటమికి చెందిన కీలక నేతలపై పరుష పదజాలంతో విరుచుకుపడుతున్న ప్రతి ఒక్కరికి వైసీపీ నుంచి మద్దతు లభిస్తోందని ఆయన అన్నారు. అందులో భాగంగానే రావణ్ కు వైసీపీ నుంచి మద్దతు లభించిందని ఆయన అన్నారు. అయితే రావణ్ హిందూ వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిన తర్వాత వైసీపీ అతడి నుంచి దూరం జరగాలని భావించిందని, అయితే అది అంత ఈజీ కాదన్న విషయం తెలుసుకుని వైసీపీ నేతలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తనకు మాత్రం వైసీపీ నుంచి ఎలాంటి మద్దతు లేదని ఆయన అన్నారు. ఎంగిలి మెతుకులనూ విదల్చని మాదిరిగా వ్యవహరిస్తున్న వైసీపీ నుంచి తనకు ఎలాంటి సాయం అవసరం లేదని కూడా ఆయన ఘాటు వ్యాఖ్య చేశారు.ఇక రావణ్ వ్యవహారంలో పరిమితికి మించి స్పందిస్తున్న ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ వ్యవహారంపైనా శ్రావణ్ స్పందించారు. రావణ్, ప్రకాశ్ రాజ్ ల మధ్య చాలా కాలం నుంచే పరిచయం ఉన్నట్టుందని ఆయన వ్యాఖ్యానించారు. రావణ్ గురించి మాట్లాడేందుకే ప్రకాశ్ రాజ్ తనకు పలుమార్లు కాల్ చేశారని ఆయన చెప్పారు. ఇక రావణ్ కు అతడి కుటుంబం నుంచి ఎలాంటి మద్దతు లేదని చెప్పారు. రావణ్ కు న్యాయ సహకారంతో పాటుగా ఇతరత్రా సాయాన్ని కూడా తానే చేస్తున్నానని తెలిపారు. రావణ్ కు అన్నీ తానై సాయం చేస్తుంటే... అతడి బృందంలోని గమన అనే యువతి వైసీపీ అదినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన తీరుపై శ్రావణ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

దారిలోకి వచ్చిన ఎబీవీ

రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీవీ వెంకటేశ్వరరావు గత వైసీపీ పాలనలో ఎదుర్కొన్న ఇబ్బందులు తెలిసిందే. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందే ఆయన పదవీ విరమణ చేశారు. అనంతరం రాష్ట్ర రాజకీయాలపై పలు సందర్భాల్లో తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. గతంలో కూటమి ప్రభుత్వానికి సూచనలు చేసిన సందర్భాల్లోనూ ఆయన విమర్శలు ఎదుర్కొన్నారు.తాజాగా ఉపా చట్టం (యూఏపీఏ) వినియోగంపై తన అభిప్రాయాన్ని వెల్లడించిన ఏబీవీ, ఒక కార్యక్రమంలో మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబుతో వేదికను పంచుకోవడంపై వస్తున్న విమర్శలకు స్పందించారు. ఆ వేదికపై అంబటి రాంబాబు ఏమి మాట్లాడారో తాను వినలేదని, ఆయన పక్కన కూర్చున్నాననే కారణంతో సభ మధ్యలో లేచి వెళ్లిపోవడం సభా మర్యాద కాదని చెప్పారు."మీ అందరితో హీరో అనిపించుకోవడం కోసం నేను సంస్కారం వదిలేయాలా? మీరు నా గురించి పొరబడ్డారు. నేనలాంటి వాడిని కాదు" అంటూ ఏబీవీ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. గతంలో జగన్ ప్రభుత్వం మాట్లాడే స్వేచ్ఛ ఇవ్వలేదని, ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా అదే విధంగా వ్యవహరించాలనుకుంటుందా? అని ప్రశ్నించారు.ఇంతకుముందు అమరావతి భూసేకరణ అంశంపైనా ఏబీవీ స్పందించారు. రెండో విడతలో వేలాది ఎకరాల భూమిని సేకరించాలన్న ప్రభుత్వ నిర్ణయంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులు రోడ్డెక్కే పరిస్థితి వస్తే ప్రభుత్వానికి మద్దతుగా నిలవడం కష్టమవుతుందని హెచ్చరించారు. అలాగే అమరావతి నిర్మాణాన్ని మూడేళ్లలో పూర్తి చేయకపోతే కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీరని అన్యాయం చేసినట్టేనని వ్యాఖ్యానించారు.అలాగే జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశాన్ని కూడా తేలికగా తీసుకోవద్దని సూచించారు. యూట్యూబ్ వ్యాఖ్యలపై ఉపా చట్టాన్ని ప్రయోగించే విషయంలో రాజద్రోహం కేసు అవసరం లేదని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. దీంతో కూటమి కార్యకర్తల నుంచి విమర్శలు రావడంతో, తాను చేస్తున్న వ్యాఖ్యలను సద్విమర్శలుగా స్వీకరించాలని ఏబీవీ కోరుతున్నారు. ఈ నేపథ్యంలో వరుస పోస్టులు చేస్తూ తన వైఖరిని మరోసారి స్పష్టం చేశారు.

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తర్వాత టీమిండియా కోచ్‌ల్లో ఒకరు రాజీనామా?

- టెన్ దూస్కాటే రాజీనామాకు సిద్ధమైనట్లు కథనం
- బీసీసీఐకి నిర్ణయం తెలిపినట్లు సమాచారం
- ఇంగ్లండ్ సిరీస్ తర్వాత తప్పుకొనే అవకాశం
- వ్యక్తిగత కారణాలతోనే నిర్ణయమని సమాచారం
- కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలని భావన



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు సహాయ కోచ్ ర్యాన్ టెన్ దస్కాటే తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత బాధ్యతల నుంచి తప్పుకోవాలనే తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు క్రిక్‌బజ్ కథనం వెల్లడించింది. బీసీసీఐతో పాటు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అంగీకరిస్తే, ఇంగ్లండ్‌తో చివరి వన్డే అతడికి భారత జట్టుతో ఆఖరు మ్యాచ్ కానుంది.

టెన్ దస్కాటే నిర్ణయానికి అసంతృప్తి కారణం కాదని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. వ్యక్తిగత కారణాలతో పాటు కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లండన్‌లో నివసిస్తున్న తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడంతో పాటు తక్కువ ప్రయాణాలు ఉండే బాధ్యతలను స్వీకరించాలని అతడు భావిస్తున్నట్లు వెల్లడించింది. రెండేళ్ల క్రితం భారత జట్టు సహాయ కోచ్‌గా టెన్ దస్కాటే బాధ్యతలు చేపట్టాడు. అతడి తొలి ఒప్పందం కూడా ఇటీవలే ముగిసినట్లు సమాచారం. గౌతమ్ గంభీర్ సిఫార్సుతోనే అతడు కోచింగ్ బృందంలో చేరగా, రాజీనామాను ఆమోదించాలా వద్దా అనే విషయంలో గంభీర్‌కు కూడా అభిప్రాయం చెప్పే అవకాశం ఉందని కథనం పేర్కొంది.

అయితే అతడి రాజీనామాను అడ్డుకునే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలిపింది. మరోవైపు, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌ల్లో గంభీర్‌కు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో లేదన్నాడు. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ప్రభావం చూపిందని చెప్పాడు. రెండు సిరీస్‌ల్లో ఓడిపోయినంత మాత్రాన గంభీర్‌ను విమర్శించడం తొందరపాటు అవుతుందని వ్యాఖ్యానించాడు.

## ఎడ్జ్‌బాస్టన్ లో భారత బౌలర్ల జోరు.. 258 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

- భారత్‌తో జరుగుతున్న తొలి వన్డేలో 258 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్
- 76 పరుగులతో అజేయంగా నిలిచి ఒంటరి పోరాటం చేసిన జో రూట్
- 68 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన లియామ్ డాసన్
- నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన స్పిన్నర్ అక్షర్ పటేల్
- భారత బౌలర్ల ధాటికి కుప్పకూలిన ఇంగ్లండ్ టాప్ ఆర్డర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బౌలర్లు సత్తా చాటారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టును 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, మాజీ కెప్టెన్ జో రూట్ (76 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా లియామ్ డాసన్ (68) అర్ధశతకంతో రాణించాడు. దీంతో టీమిండియా ముందు 259 పరుగుల లక్ష్యం నిలిచింది. ఇన్నింగ్స్ ఆరంభంలో ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్ (43), జాకబ్ బెథెల్ (14) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే, ఈ దశలో భారత బౌలర్లు పుంజుకున్నారు. కేవలం 19 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ 4 కీలక వికెట్లు కోల్పోయి 80/5 స్కోరుతో కష్టాల్లో పడింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (1), జోస్ బట్లర్ (5), సామ్ కరన్ (0) సింగిల్ డిజిట్‌కే పరిమితమై పెవిలియన్‌కు క్యూ కట్టారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులో నిలిచిన జో రూట్, లియామ్ డాసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 121 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడదీశాడు. డాసన్ ఔటయ్యాక, ఇంగ్లండ్ ఇన్నింగ్స్ మళ్లీ తడబడింది. చివర్లో జోఫ్రా ఆర్చర్ (12) వేగంగా ఆడినా, అక్షర్ తన స్పిన్‌తో టెయిలెండర్లను చుట్టేశాడు. భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేయగా, ప్రసిద్ధ్ కృష్ణ, అరంగేట్ర బౌలర్ గుర్నూర్ బ్రార్ చెరో 2 వికెట్లు తీశారు. జస్ప్రీత్ బుమ్రా, శివమ్ దూబేలకు తలో వికెట్ దక్కింది. బుమ్రా తన 9 ఓవర్లలో కేవలం 31 పరుగులే ఇచ్చి ఇంగ్లండ్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. కీలకమైన కెప్టెన్ హ్యారీ బ్రూక్ వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు.

## ఒకే స్టేడియం.. ఒకే మ్యాచ్.. మాట్లాడుకోని గంభీర్, కోహ్లీ.. భారత జట్టులో మళ్లీ కోల్డ్ వార్?






**హైదరాబాద్ పెన్ పవర్:** జశీశ్రీ\ ఔఠిశీ-ాస్త్రుఖఱఅ ఖశీప్త్రీఱ జం +ఖఎప్త్రఱఱ: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న 3 వన్డేల సిరీస్‌కు ముందు భారత జట్టులో కోల్డ్ వార్ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అనే అనుమానాలు ఇప్పుడు ఫ్యాన్స్ ని తెగ వేధిస్తున్నాయి. బర్మింగ్‌హామ్ వేదికగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డేకి ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్స్ లో ఈ ఇద్దరు కనీసం మాట్లాడుకోలేదని వస్తున్న వార్తలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

**నెట్స్‌లో కనిపించని కెమిస్ట్రీ:**
ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను గంభీర్ చాలా నిశితంగా గమనించారు. కానీ నేరుగా కింగ్ కోహ్లీ దగ్గరికి వెళ్లి సలహాలు ఇవ్వకుండా, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ద్వారా సందేశాలు పంపడం గమనార్హం. ఈ సెషన్‌లో అనవసర షాట్లకు ప్రయత్నించి కోహ్లీ కొన్నిసార్లు క్లీన్ బౌల్డ్ కావడంతో, గంభీర్ స్వయంగా వెళ్లిపోకుండా.. బ్యాటింగ్ కోచ్‌కు చెప్పి కోహ్లీతో మాట్లాడించారు. ఈ ఇండైరెక్ట్ కమ్యూనికేషన్ కి సంబంధించిన వీడియో ఒక్కసారిగా నెట్టింట వైరల్ కావడంతో, వీరిద్దరి మధ్య మళ్లీ లొల్లి స్టార్ట్ అయిందనే ప్రచారం జరుగుతుంది.

**గిల్, రోహిత్‌లతో మాటలు.. కోహ్లీతో మాత్రం నో టాక్స్:**
ప్రాక్టీస్ ముగిసిన తర్వాత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్టేడియంలో రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లతో పాటు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌తో సుదీర్ఘంగా మాట్లాడాడు. కానీ, భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో మాత్రం ఒక్కసారిగా మాట్లాడినట్లు ఎక్కడ కూడా కనిపించలేదు. అటు కోహ్లీ కూడా గంభీర్ సైడ్ వెళ్లేందుకు కూడా ప్రయత్నిం చేయలేదు. ఈ నిశ్శబ్ద యుద్ధం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న కోల్డ్ వైబ్స్ కు అద్దం పడుతోందని ఇంటర్నేషనల్ మీడియా కోడైకూస్తుంది.



వెల్వెట్ బ్లాక్ దుస్తుల్లో 'పవర్ గ్లామర్'ను ప్రదర్శిస్తున్న షామా సికందర్

## ఆన్‌స్క్రీన్ ఫ్లాప్.. ఆఫ్‌స్క్రీన్ సూపర్ హిట్!



సినిమా ఇండస్ట్రీలో హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ చిగురించడం, ఆ తర్వాత వారు పెళ్లి బంధంతో ఒక్కటవ్వడం మనం తరచూ చూస్తూనే ఉంటాం. అయితే ఆశ్చర్యకరంగా టాలీవుడ్‌లో కొంతమంది స్టార్స్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా ఫ్లాప్ అయ్యాయి. కానీ, ఆ సినిమాలే వారి జీవిత భాగస్వాములను వారికి పరిచయం చేశాయి. ఆన్‌స్క్రీన్‌పై ఫ్లాప్ అయినప్పటికీ, ఆఫ్‌స్క్రీన్‌లో సూపర్ హిట్ అయిన ఆ క్రేజీ రియల్ లైఫ్ జంటల ముచ్చట్లు మీకోసం..

**జీవిత – రాజశేఖర్:**
టాలీవుడ్ సీనియర్ కపుల్ యాంగ్రీ స్టార్ రాజశేఖర్, జీవితలది ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ. వీరిద్దరూ 'తలంబ్రాలు' సినిమాతో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక ఆ సినిమా టైమ్‌లోనే వీరిద్దరి ఆలోచనలు కలవడంతో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత 1991లో పెళ్లి చేసుకున్న ఈ సీనియర్ జంట ఇప్పటికీ ఇండస్ట్రీలో బెస్ట్ కపుల్‌గా కొనసాగుతున్నారు.

**మహేష్ బాబు – నమ్రత శిరోద్కర్:**
టాలీవుడ్‌లోనే మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ క్రేజీ కపుల్ ఎవరంటే మహేష్ బాబు, నమ్రత జంట అని కచ్చితంగా చెప్పొచ్చు. వీరిద్దరూ కలిసి 'వంశీ' అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద ఫ్లాప్ అయిందో అందరికీ తెలిసిందే. కానీ ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుని, ఇప్పుడు హ్యాపీగా లైఫ్ లీడ్ చేస్తున్నారు.

**వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి:**
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి లవ్ స్టోరీ కూడా ఇలాంటిదే. వీరిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా 'మిస్టర్' అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. కానీ ఈ సినిమా సెట్స్‌లోనే వీరి మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారింది. ఇక దాదాపు నాలుగేళ్ల పాటు తమ ప్రేమను సీక్రెట్‌గా ఉంచిన ఈ జంట, ఆ తర్వాత ఘనంగా వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ అన్యోన్య దంపతులకు ఒక కొడుకు కూడా ఉన్నాడు.

**నారా రోహిత్ – సిరి లెల్లా:**
నటుడు నారా రోహిత్ కూడా తన సినిమా హీరోయిన్నే లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. రోహిత్, సిరి లెల్లా జంటగా 'ప్రతినిధి 2' అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా ఆడియన్స్‌ను పెద్దగా ఆకట్టుకోలేక ఫ్లాప్ లిస్ట్‌లో చేరింది. అయితే ఈ సినిమా పరిచయంతోనే ఒకటైన ఈ ఇద్దరూ, గతేడాది వివాహ బంధంతో అధికారికంగా తమ రియల్ లైఫ్ జర్నీని స్టార్ట్ చేశారు.

**వరుణ్ సందేశ్ – వితికా షేరు:**
ఇక వరుణ్ సందేశ్ 'కొత్త బంగారు లోకం' సినిమాతో ఒకప్పుడు యూత్‌లో ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వరుస ఫ్లాపులు పడుతున్న సమయంలో వితికాతో కలిసి 'పడ్డానండీ ప్రేమలో మరి' అనే సినిమాలో నటించాడు. ఇక ఈ సినిమా ఫ్లాప్ అయినా, వీరిద్దరూ మాత్రం నిజంగానే ఒకరి ప్రేమలో ఒకరు పడిపోయి పెళ్లి పీటలెక్కారు.

**రితేష్ దేశ్ ముఖ్ – జెనీలియా:**
తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న జెనీలియా, బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్‌ను ప్రేమించి పెళ్లాడింది. వీరిద్దరూ కలిసి నటించిన 'తుజే మేరీ సనమ్' అనే హిందీ చిత్రం యావరేజ్‌గా ఆడింది. ఆ సినిమాతో మొదలైన వీరి బంధం పెళ్లి వరకు తీసుకెళ్లింది. ఇక ప్రస్తుతం ఈ జంట బాలీవుడ్‌లోనే మోస్ట్ హ్యాపియెస్ట్ కపుల్‌గా పేరు తెచ్చుకుంది. సినిమా రిజల్ట్‌తో సంబంధం లేకుండా, మనసు కలిస్తే జీవితం ఎంత అందంగా ఉంటుందో ఈ సెలబ్రిటీ జంటలను చూస్తే అర్థమవుతుంది. వెండితెరపై ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నప్పటి కీ, నిజ జీవితంలో మాత్రం ఒకరికొకరు తోడుగా ఉంటూ వందకు వంద మార్కులతో సూపర్ హిట్ జంటలుగా దూసుకుపోతున్నారు.




అద్భుతమైన సంప్రదాయ రూపంతో అభిమానుల మనసు గెలుచుకున్న నాభా నటేష్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965